APTEL/2023/88044

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ

సంపుటి : 01 | సంచిక : 47 | ఎడిటర్ : ఎం. రమేష్ | గురువారం, సెప్టెంబర్ 5, 2024 | పేజీలు : 08 | వెల రూ. 5.00/-



## సింగపూర్ చేరుకున్న..

# ప్రధాని మోడీ



### రెండ్రోజులపాటు పర్యటించున్న ప్రధాని



భారతదేశం ఎల్లవేళలా సముచిత, ఆదర్శనీయ పెట్టుబడుల విడిది అవుతుందని ప్రధాని నరేంద్ర మోడీ చెప్పారు. మిత్రదేశం సింగపూర్‌లో రెండు రోజుల పర్యటనకు ప్రధాని మోడీ బుధవారం ఇక్కడికి వచ్చారు. ఇండియా సింగపూర్ వ్యూహాత్మక భాగస్వామ్యం, స్నేహం మరింత ఇనుమడింప చేసుకునేందుకు మోడి ఈ పర్యటన తలపెట్టారు. భౌగోళికంగా అత్యంత కీలకమైన ఈ ఆగ్నేయాసియా దేశం నుంచి భారత్‌కు భారీ పెట్టుబడులను రాబట్టుకునేందుకు ప్రధాని యత్నిస్తారు. సింగపూర్ ప్రధాని లారెన్స్ వాంగ్ ఆహ్వానం మేరకు సింగపూర్‌లో పర్యటించే ప్రధాని మోడీ పలు కార్యక్రమాలలో పాల్గొంటారు. సింగపూర్‌లోని మూడు తరాల నాయకత్వ శ్రేణులతో ముచ్చటిస్తారని భారత అధికార వర్గాలు తెలిపాయి.

న్యూఢిల్లీ,సెప్టెంబర్4(పీపుల్స్ మోటివేషన్):

2

## ఎపిలో భారీ వర్షాలపై కేంద్రం స్పందన

**నష్టం అంచనాకు నిపుణుల బృందాన్ని పంపుతాం**

**ఎక్స్ వేదికగా కేంద్రమంత్రి అమిత్ షా వెల్లడి**

న్యూఢిల్లీ,సెప్టెంబర్4(పీపుల్స్ మోటివేషన్):




భారీ వర్షాలు, వరదలతో ఏపీలో నెలకొన్న పరిస్థితిపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా స్పందించారు. రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న వరద పరిస్థితిని కేంద్రం నిశితంగా పరిశీలిస్తోందన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో జరిగిన నష్టాన్ని అంచనా వేసి, తక్షణ సాయం కోసం సిఫారసులు చేసేందుకు నిపుణుల బృందాన్ని ఏర్పాటు చేసినట్లు 'ఎక్స్' వేదికగా తెలిపారు. కేంద్ర విపత్తు నిర్వహణ శాఖ అదనపు కార్యదర్శి సారథ్యంలో ఈరోజు నిపుణులతో కూడిన బృందాన్ని కేంద్ర హోంశాఖ ఏర్పాటు చేయగా.. ఈ టీం వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించి వరద నిర్వహణ, రిజర్వాయర్ నిర్వహణ, డ్యామ్ భద్రత తదితర అంశాలపై సిఫార్సులు చేస్తుందని పేర్కొన్నారు. భారీ వరదలతో విజయవాడ సహా పలు ప్రాంతాల ప్రజలకు అంతులేని కష్టం వాటిల్లింది. ఈ విపత్తునుంచి కోలుకొని సాధారణ పరిస్థితులు తీసుకొచ్చేందుకు ప్రభుత్వం సర్వశక్తులు ఒడ్డుతోంది. వరద ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యలను యుద్ధప్రాతిపదికన కొనసాగిస్తోంది. ప్రజలకు పెద్ద ఎత్తున ఆహారం, నిత్యావసరాలను అందిస్తున్నారు. వరద బాధితుల సంఖ్య 6.44లక్షలకు చేరగా.. వీరిలో 42,707 మందిని 193 సహాయక శిబిరాలకు తరలించారు. ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, కృష్ణా, ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లో 63వేల కుటుంబాలకు నిత్యావసరాలను పంపిణీ చేసేందుకు అధికారులు గుర్తించారు.మరోవైపు, భారీ వర్షాలతో ఏపీ, తెలంగాణలో భారీగా నష్టం వాటిల్లిన నేపథ్యంలో వెంటనే ఏరియల్ సర్వే నిర్వహించాలని కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్‌రెడ్డి.. కేంద్ర హోం మంత్రి అమిత్ షా దృష్టికి తెచ్చారు. దీనిపై అమిత్ షా సానుకూలంగా స్పందించారు. కేంద్రమంత్రి ఆధ్వర్యంలో ఉన్నతాధికారుల బృందం తెలుగు రాష్ట్రాల్లోని దెబ్బతిన్న ప్రాంతాల్లో ఏరియల్ సర్వే చేయనున్నట్లు సమాచారం.

## బుడమేరు ఆక్రమణలే కొంప ముంచాయి

బురద జల్లే కార్యక్రమం మానండి

వీలైతే సహాయ కార్యక్రమాల్లో పాల్గొనండి

వైకాపా కార్యకర్తలు సమాయచర్యల్లో దిగాలి

విపత్తుల సమయంలో చంద్రబాబు అనుభవం పనికొస్తోంది

ఆయనలా కష్టపడడం ఎవరికీ సాధ్యం కాదు

పంచాయితీరాజ్ ద్వారా గ్రామాలకు 4కోట్ల సాయం

వరదసహాయకచర్యలకు అంతరాయమనే తాను వెళ్లడంలేదు

తెలంగాణకు కోటి సాయం ప్రకటించిన డిప్యూటి సిఎం పవన్

2






## యుద్ధప్రాతిపదికన సహాయ పునరావాసం

నిరంతరంగా శ్రమిస్తున్న పారిశుద్య సిబ్బంది

స్పీడుగా బురద తొలగింపు...వీధుల శుభ్రం చేసే పని

పనుల కోసం 2,100 మంది పారిశుద్ధ్య సిబ్బంది ఏర్పాటు

వ్యాధులు ప్రబలకుండా 62 మెడికల్ క్యాంపులు ఏర్పాటు

179 మంది సీనియర్ అధికారులకు ఇన్‌ఛార్జులుగా బాధ్యతలు

బాధితులకు నిరంతరాయంగా ఆహారం, నీటి సరఫరా

వైకాపా బురద రాజకీయాలపై ఆగ్రహం

వరద ప్రాంతాల్లో పర్యటించాలని అమిత్‌షాకు వినతి

మీడియా సమావేశంలో సిఎం చంద్రబాబు వెల్లడి

6

## కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా తీసుకు వస్తాం

**ఎన్నికల ప్రచారంలో రాహుల్ హామీ**



శ్రీనగర్,సెప్టెంబర్4(పీపుల్స్ మోటివేషన్): కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ జమ్మూ కాశ్మీర్‌లో తమ పార్టీ ఎన్నికల ప్రచారాన్ని బుధవారం ప్రారంభించారు. ఇండియా కూటమి సాయంతో తమ పార్టీ కేంద్ర పాలిత ప్రాంతానికి రాష్ట్ర ప్రతిపత్తి పునరుద్ధరణ జరిగేలా చూస్తుందని రాహుల్ హామీ ఇచ్చారు. 'అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు ముందే జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరించాలని ఆశించాం. కానీ బిజెపి సుముఖంగా లేదు. ఎన్నికలు ముందు నిర్వహించాలని బిజెపి కోరింది' అని ఆయన చెప్పారు. 'బిజెపి కోరుకున్నా, కోరుకోకపోయినా ఈ ప్రాంతానికి రాష్ట్ర హోదా తిరిగి వచ్చేలా చూస్తాం.రాష్ట్ర హోదా పునరుద్ధరణ జరిగేలా ఇండియా కూటమి పతాకం కింద ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తాం' అని లోక్‌సభలోని ప్రతిపక్ష నాయకుడు రాహుల్ స్పష్టం చేశారు. రామ్‌బన్ జిల్లా బనీహాలల అసెంబ్లీ నియోజకవర్గంలోని సంగల్దాన్‌లో ఒక ఎన్నికల ర్యాలీలో రాహుల్ ప్రసంగించారు. ఈ నెల 18న తొలి విదతగా మరి 25 అసెంబ్లీ సెగ్మెంట్లతో పాటు బనీహాల్‌లో పోలింగ్ జరుగుతుంది. కాంగ్రెస్ తరపున వికార్ రసూల్ వనీ పోటీ చేస్తున్నారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# సింగపూర్ చేరుకున్న ప్రధాని మోడీ

రెండ్రోజులపాటు పర్యటించున్న ప్రధాని





**న్యూఢిల్లీ,సెప్టెంబర్4(పీపుల్స్ మోటివేషన్):**

భారతదేశం ఎల్లవేళలా సముచిత, ఆదర్శనీయ పెట్టుబడుల విడిది అవుతుందని ప్రధాని నరేంద్ర మోడీ చెప్పారు. మిత్రదేశం సింగపూర్‌లో రెండు రోజుల పర్యటనకు ప్రధాని మోడీ బుధవారం ఇక్కడికి వచ్చారు. ఇండియా సింగపూర్ వ్యూహాత్మక భాగస్వామ్యం, స్నేహం మరింత ఇనుమడింప చేసుకునేందుకు మోడీ ఈ పర్యటన తలపెట్టారు. భౌగోళికంగా అత్యంత కీలకమైన ఈ ఆగ్నేయాసియా దేశం నుంచి భారత్‌కు భారీ పెట్టుబడులను రాబట్టుకునేందుకు ప్రధాని యత్నిస్తారు. సింగపూర్ ప్రధాని లారెన్స్ వాంగ్ ఆహ్వానం మేరకు సింగపూర్‌లో పర్యటించే ప్రధాని మోడీ పలు కార్యక్రమాలలో పాల్గొంటారు. సింగపూర్‌లోని మూడు తరాల నాయకత్వ శ్రేణులతో ముచ్చటిస్తారని భారత అధికార వర్గాలు తెలిపాయి. సింగపూర్‌కు తన ఆగమనాన్ని ప్రధాని మోడీ సామాజిక మాధ్యమాల్లో ఫోటోతో పాటు పొందుపర్చారు. సింగపూర్‌కు మోడీ వెళ్లడం ఇది ఐదోసారి. భారతదేశంలో సంస్కరణలు, ప్రత్యేకించి యువశక్తి ప్రతిభాపాటవాలు , అపార మానవ వనరులు వంటివి భారత్‌ను సర్వదా పెట్టుబడుల కేంద్రం చేస్తున్నాయని మోడీ తెలియచేసుకున్నారు. ఇరు దేశాల మధ్య విస్తృత సాంస్కృతిక సంబంధాలను ఆశిస్తున్నట్లు వివరించారు. బ్రూనేలో తమ అధికారిక పర్యటనను ముగించుకుని, అక్కడి నుంచి మోడీ సింగపూర్‌లో వాలారు. లయన్ సిటీ సింగపూర్‌కు చేరిన ప్రధానికి అక్కడి హోం , న్యాయ వ్యవహారాల మంత్రి కె షణ్ముగం సాదర స్వాగతం పలికారు. ఇక్కడ ప్రధాని మోడీ ఉత్తేజభరిత కార్యాచరణ స్థాయి చర్చల అజెండా ఖరారు అయిందని ప్రధాన మంత్రి కార్యాలయ వర్గాలు తెలిపాయి. ఇక ప్రధాని మోడీకి గురువారం పార్లమెంట్ ఆవరణలో అధికారిక స్వాగతం పలుకుతారు. తరువాత ఆయన దేశాధ్యక్షులు థర్మన్ శణ్ముగరత్నంను కలుసుకుంటారు. వీరి మధ్య చర్చలు జరుగుతాయి. గతంలో ప్రధాని మోడీ 2018లో సింగపూర్‌కు వెళ్లారు. ఇప్పుడు ప్రధాని వెంట విదేశాంగ మంత్రి జై శంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోవల్ ఇతర సీనియర్ అధికారులు ఉన్నారు. సింగపూర్‌కు చెందిన సీనియర్ రాజకీయ నాయకులు లూంగ్, గో ఛోక్ టాంగ్‌ను కూడా ప్రధాని కలుస్తారు. మోడీ పర్యటన దశలో సెమీకండక్టరు రంగంలో మానవ వనరుల నైపుణ్యాభివృద్ధికి సంబంధించి ఎంఒయులపై సంతకాలు జరుగుతాయని విదేశాంగ శాఖ తెలిపింది. సింగపూర్‌కు చెందిన సంస్థల ద్వారా భారతీయ యువతకు సరైన నైపుణ్యం కల్పించడం, వారికి రిక్రూట్‌మెంట్లు ఉండటం వల్ల ఇకపై భారతీయ యువతరానికి సింగపూర్ ప్రధాన అవకాశాల వేదిక అవుతుందని ఆశాభావం వ్యక్తం అయింది.



# బుడమేరు ఆక్రమణలే కొంప ముంచాయి

బురద జల్లే కార్యక్రమం మానండి
వీలైతే సహాయ కార్యక్రమాల్లో పాల్గొనండి
వైకాపా కార్యకర్తలు సమాయచర్యల్లో దిగాలి
విపత్తుల సమయంలో చంద్రబాబు అనుభవం పనికొస్తోంది
ఆయనలా కష్టపడడం ఎవరికీ సాధ్యం కాదు
పంచాయితీరాజ్ ద్వారా గ్రామాలకు 4కోట్ల సాయం
వరదసహాయకచర్యలకు అంతరాయమనే తాను వెళ్లడంలేదు
తెలంగాణకు కోటి సాయం ప్రకటించిన డిప్యూటి సిఎం పవన్



**అమరావతి,సెప్టెంబర్4(పీపుల్స్ మోటివేషన్):**

విపత్తు సమయంలో సహాయక చర్యలు ముమ్మరంగా సాగుతున్నాయని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. సిఎంగా చంద్రబాబు అనుభవం ఏంటో ఇప్పుడు తెలుస్తున్నదని అన్నారు. వైకాపా విమర్శలు ప్రస్తావిస్తూ..రాళ్లు వేయడం సులువని, పనిచేసేవారికి ఎంత కష్టపడుతున్నారో తెలుస్తుందని అన్నారు. అమరావతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బుడమేరులోని 90 శాతం ఆక్రమణలే విజయవాడకు శాపంగా మారాయని పవన్ అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో సీఎం చంద్రబాబు సమర్థంగా పనిచేస్తున్నారని కొనియాడారు. ఈ వయసులోనూ జేసీబీలు, ట్రాక్టర్లు ఎక్కి వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తున్నారన్నారు. ఆయన్ను అభినందించాల్సింది పోయి విమర్శలు చేయడం సరికాదని వైకాపా నేతలను ఉద్దేశించి హితవు పలికారు. వైకాపా నేతలు ముందు సహాయ కార్యక్రమాల్లో పాల్గొనాలని.. ఆ తర్వాతే ఆరోపణలు చేయాలన్నారు. వరద ప్రభావిత ప్రాంతాలకు వెళ్లడం లేదంటూ వైకాపా నేతలు చేస్తున్న విమర్శలపై పవన్ స్పందించారు. తాను వెళ్తే సహాయక చర్యలకు ఇబ్బంది కలుగుతుందన్నారు. అధికార యంత్రాంగానికి ఒత్తిడి ఉంటుందని చెప్పడంతో తాను వెళ్లలేదని చెప్పారు. ఇంకా విమర్శించాలనుకుంటే వైకాపా నేతలు నాతో పాటు ఎక్కడికైనా రావొచ్చు. నా కాన్వాయ్‌లోనే తీసుకెళ్తాను. నాతో నడవండి.. ఎలా ఉంటుందో చూడండి. అప్పుడు మీరే సలహా ఇస్తారు. ఇది రాష్ట్ర సమస్య. వైకాపా నేతలు సహాయం చేసి మాట్లాడాలి. ఇళ్లలో కూర్చొని విమర్శలు చేస్తే సరిపోదని పవన్ వ్యాఖ్యానించారు. సహాయ కార్యక్రమాల్లో పంచాయతీరాజ్ శాఖ సిబ్బంది పాల్గొంటున్నారని పవన్ తెలిపారు. 175 బృందాలు విజయవాడ అర్బన్‌లో పనిచేస్తున్నాయని అన్నారు. వరద ప్రభావం లేని జిల్లాల నుంచి వచ్చిన 900 మంది పారిశుద్ధ్య కార్మికులు ఈ కార్యక్రమాల్లో పాల్గొంటున్నట్లు వివరించారు. వరదలకు ఎక్కువగా ఎన్టీఆర్ జిల్లా దెబ్బతిందని తెలిపారు. 26 ఎన్డీఆర్ఎఫ్, 24 ఎస్డీఆర్ఎఫ్ బృందాలు పనిచేస్తున్నాయని తెలిపారు. నేవీ నుంచి 2, ఎయిర్‌ఫోర్స్ నుంచి 4 హెలికాప్టర్ల ద్వారా ఆహార పంపిణీ జరుగుతోందని చెప్పారు.ఇదిలావుంటే బాధితులను ఆదుకోవడమంటే మాటలు చెప్పడం కాదని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నిరూపించారు. ఏకంగా రూ.4 కోట్ల వరద సాయాన్ని ఆయన ప్రకటించారు. వరద ప్రభావిత గ్రామాలకు ఆయన ఈ విరాళం అందించారు. మొత్తం 400 గ్రామ పంచాయతీలు వరద ముంపు బారిన పడ్డాయని, ఒక్కో పంచాయతీకి ఒక లక్ష రూపాయల చొప్పున నేరుగా పంచాయతీ ఖాతాకు విరాళం పంపిస్తానని ప్రకటించారు. రూ.4 కోట్లు మొత్తాన్ని ముంపు గ్రామ పంచాయతీలకు అందించాలని నిర్ణయించుకున్నట్టు ఆయన తెలిపారు. ఇక తెలంగాణ ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ. కోటి విరాళం అందించనున్నట్టు పవన్ కల్యాణ్ వెల్లడించారు. ఈ మేరకు పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయంలో బుధవారం ఆంధ్రప్రదేశ్ వరద పరిస్థితులపై సమీక్ష నిర్వహించారు. వరద ప్రభావిత ప్రాంతాలలో నెలకొన్న పరిస్థితులు, గ్రామాలలో తాగు నీరు, ఆహారం సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు, ఎగువ నుంచి వస్తున్న వరద ప్రవాహం నేపథ్యంలో ఏలేరు జలాశయానికి వరద ముప్పు పొంచి ఉన్నందున ముంపునకు గురయ్యే గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలని కాకినాడ జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులను డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశించారు. ప్రజలకు నిత్యావసరాలు, ఆహారం, తాగు నీరు, ఔషధాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఏలేరు రిజర్వాయర్ పరిస్థితిపై ఆయన జిల్లా అధికార యంత్రాంగంతో మాట్లాడారు. లేరుకి వచ్చిన వరద నీరు, ఈ రోజు సాయంత్రం నుంచి నీటిని విడుదల చేయాల్సిన పరిస్థితులపై కలెక్టర్ వివరించారు. గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకి ఏలేరు రిజర్వాయర్‌కి 20.2 టీఎంసీల నీరు చేరుకుందని, క్రమంగా నీరు వదలాల్సి ఉంటుందని వెల్లడించారు. బుధవారం 500 క్యూసెక్కుల నీరు దిగువకు వదులుతామని, పిఠాపురం, పెద్దాపురం నియోజక వర్గాల వైపు నీరు మళ్లుందని చెప్పారు. ముంపు గ్రామాల ప్రజలకు అవసరమైన ఆహారం, తాగు నీరు, ఔషధాలు సిద్ధం చేసే విషయంలో రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయతీరాజ్ అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.

# గురుకులాలను శిథిలం చేసే కుట్ర

రాత్రికిరాత్రే 2వేలమంది టీచర్ల తొలగింపు
సిఎం రేవంత్ తీరుపై బిఆర్ఎస్ నేత ప్రవీణ్ ఆగ్రహం

**హైదరాబాద్,సెప్టెంబర్4(పీపుల్స్ మోటివేషన్):**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం గురుకులాలను శిథిలం చేయాలని కుట్ర చేస్తోందని బీఆర్ఎస్ నేత ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ వ్యాఖ్యలు చేశారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ... కుట్రలో సమిధలు అవుతున్నది ఎస్సీలని తెలిపారు. ఎస్సీ గురుకులాల్లో 2000 మంది ఉపాధ్యాయులను రాత్రికి రాత్రే ఉద్యోగాల నుంచి తొలగించారన్నారు. రాజ్యాంగ, చట్టబద్ధంగా నిబంధనలకు లోబడి నియామకాలు జరిగిన వారిని తొలగించారని మండిపడ్డారు. 2000 మంది నోట్లో రేవంత్ రెడ్డి మట్టి కొట్టారంటూ విరుచుకుపడ్డారు. రెండు లక్షల మంది విద్యార్థుల భవిష్యత్ అగమ్య గోచరంగా మారిందన్నారు. సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో గతంలో ఇంజనీర్లు, డాక్టర్లు అయితే... ఇపుడు మళ్లీ పశువులు కాసే పరిస్థితికి తీసుకొచ్చారన్నారు. వెయ్యి మంది డాక్టర్లను చేసిన గౌలిదొడ్డి గురుకులంలో ఉపాధ్యాయులు సమ్మె చేసే పరిస్థితి వచ్చిందన్నారు. పేద పిల్లల కోసం ఏర్పాటు చేసిన క్రీడా అకాడమీలు మూత పడ్డాయన్నారు. బ్యాండ్ బాల్ క్రీడాకారుడు తిరుపతికి రెండు లక్షల రూపాయలు ప్రభుత్వం ఇవ్వకపోతే... కేటీఆర్ తాను సాయం చేస్తానని హామీ ఇచ్చారన్నారు. రుక్మాపూర్ గురుకుల సైనిక పాఠశాల, భువనగిరి సైనిక కళాశాల నుంచి సైనిక అధికారులు వెళ్ళిపోయే పరిస్థితి తీసుకొచ్చారన్నారు. మ్యూజిక్, ఒకేషనల్ కళాశాలల నుంచి సిబ్బందిని తొలగించారని మండిపడ్డారు. పేద విద్యార్థులు అంటే రేవంత్ రెడ్డికి ఎందుకంత కోపమని ప్రశ్నించారు. అన్ని వర్గాల వారు మేల్కొని రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుట్ర నుంచి గురుకులాలను కాపాడుకోవాలన్నారు. తొలగించిన వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ డిమాండ్ చేశారు.

# మున్నేరు ఉధృతిపై ముందస్తు హెచ్చరిక చేయలే

ప్రభుత్వ వైఫల్యం వల్లనే ఖమ్మం విపత్తు: పువ్వాడ

**హైదరాబాద్,సెప్టెంబర్4(పీపుల్స్ మోటివేషన్):**

మున్నేరు ఉప్పొంగి వరద వస్తుందని ఖమ్మం ప్రజలకు ముందస్తు హెచ్చరికలు చేయకపోవడం వల్లనే ప్రమాదం తీవ్రస్థాయిలో ఉందని బిఆర్ఎస్ ఆరోపించింది. ఇదే ప్రభుత్వ ఫెయిల్యూర్ అని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ భవన్‌లో ఆయన బిఆర్ఎస్ నేతలతో కలసి మీడియా సమావేశంలో మాట్లాడారు. శనివారం 21 అడుగులకు నీటిమట్టం చేరింది, 21 అడుగులకు చేరిన ఒక ఇల్లు కూడా మునగదన్నారు. కాకపోతే నీటిమట్టం 18 అడుగులకు చేరగానే మైకులలో అనౌన్స్‌మెంట్ ఇచ్చి ట్రాక్టర్లు వ్యాన్లు తీసుకొచ్చి ప్రజలను సామగ్రితో సురక్షిత ప్రాంతాలకు తరలించాలి. ఆదివారం ఉదయం 33 అడుగులకు నీటిమట్టం చేరింది. అప్పటికి ప్రభుత్వం ఎలాంటి హెచ్చరికలు చేయలేదని ఆరోపించారు. ప్రజలే స్వచ్ఛందంగా అయ్యో రామచంద్ర అని అనుకుంటూ వారి సామాగ్రిని వదిలేసి వేరే ప్రాంతంలోకి వెళ్లిపోయారన్నారు. మాకు ముందస్తు సమాచారం ఇవ్వలేదని ప్రజల నుంచి వస్తున్న ప్రధాన ఆరోపణ ఇదేనని అన్నారు. రిలీఫ్ మెజర్స్ తీసుకోవడంలో బాధితులకు ఆహారం, నీళ్లు అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు. సమస్యల నుంచి డైవర్ట్ చేయడానికి ముఖ్యమంత్రి నాపై తప్పుడు ఆరోపణలు చేశారని పువ్వాడ అన్నారు.

# నిర్ణీత ప్రొఫార్మాలో నష్టం వివరాలు పంపండి

**న్యూఢిల్లీ,సెప్టెంబర్4(పీపుల్స్ మోటివేషన్):**

తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి కేంద్ర హోంశాఖ లేఖ రాసింది. తెలంగాణలో వరద నష్టం వివరాలు నిర్ణీత ఫార్మాట్లో తక్షణమే పంపాలని కేంద్ర హోమ్ శాఖ సూచించింది. 1345 కోట్ల రూపాయల ఎస్‌డీఆర్ఎఫ్ నిధులు ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం వద్ద అందుబాటులో ఉన్నాయని కేంద్రం వెల్లడించింది. వరదల్లో సాయం చేసినందుకు ఇప్పటికే 12 ఎన్‌డీఆర్ఎఫ్ దళాలు, రెండు హెలికాప్టర్లు పంపించినట్లు కేంద్ర హోం శాఖ వెల్లడించింది. ఎస్డీఆర్ఎఫ్ నిధికి కేంద్రం వాటా నిధుల విడుదలకు తక్షణమే వివరాలు పంపాలని కేంద్రం ఆదేశించింది. జూన్‌లో 208 కోట్ల రూపాయల విడుదలకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి వినతి రాలేదని ఈ సందర్భంగా కేంద్రం తెలిపింది. ఇది వరకు ఖర్చు చేసిన వాటి యుటీలైజేషన్ సర్టిఫికెట్స్, వరద నష్టం వివరాలు పంపాలని కోరింది. వరద నష్టం వివరాలను ఎప్పటికప్పుడు రోజువారిగా పంపాలని తెలంగాణ ప్రభుత్వం ప్రధాన కార్యదర్శికి రాసిన లేఖలో కేంద్ర హోంశాఖ కోరింది.

# హైడ్రా పేరు చెప్పి లంచాలు వసూలు చేస్తే చర్యలు

**హైదరాబాద్,సెప్టెంబర్4(పీపుల్స్ మోటివేషన్):**

హైడ్రా పేరు చెప్పి లంచాలు వసూలు చేస్తే చర్యలు తప్పవన్న ఏసీబీ డీజీ సివి ఆనంద్ గట్టిగా హెచ్చరించారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ... హైడ్రా పేరుతో కొందరు ప్రైవేటు , ప్రభుత్వ అధికారులు పాత నోటీసులు ఇస్తున్నారన్నారు. ఫిర్యాదులను సాకుగా చూపి ప్రజల నుంచి లంచాలు డిమాండ్ చేస్తుట్లు తమ నోటీసుకి వచ్చిందన్నారు. డబ్బులు డిమాండ్ చేసిన హైడ్రా పేరును చూపిస్తే ఏసీబీకి ఫిర్యాదు చేయాలన్నారు. అలాంటి వారిపై చట్ట ప్రకారం చర్య తీసుకోవడానికి వెంటనే ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ 1064ను సంప్రదించాలన్నారు. అటువంటి ఇన్‌ఫార్మర్ల పేర్లు గోప్యంగా, సురక్షితంగా ఉంచబడతాయని ఏసీబీ డీజీ పేర్కొన్నారు. హైడ్రా పేరుతో బ్లాక్ మెయిల్‌కు పాల్పడుతున్న వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. అమీన్ పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎమ్‌సీఓఆర్ ప్రాజెక్ట్స్ ఎల్ఎల్‌పీని నిర్మిస్తున్న బిల్డర్‌కు హైడ్రా పేరిట బెదిరింపులకు పాల్పడుతున్న వ్యక్తి పై పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది. హైడ్రా పేరిట బెదిరింపులకు పాల్పడుతున్న డాక్టర్ బండ్ల విప్లవ సిన్హా అనే వ్యక్తి పై బిల్డర్లు వాడల రాజేంద్రనాథ్, మంజునాథ్ రెడ్డి పిర్యాదు చేశారు. సోషల్ యాక్టివిస్ట్ , సోషల్ వర్కర్ అని బోర్డు పెట్టుకొని నిర్మాణం పనులు చూడడానికి వస్తున్న కష్టమర్లకు అసత్య ప్రచారం చేశాడు సదరు వ్యక్తి. హైడ్రా కమిషనర్ రంగనాథ్‌తో దగ్గరి పరిచయం అని చెప్పి కలిసి దిగిన ఫోటోలు చూపి విప్లవ సిన్హా అనే వ్యక్తి వాట్సప్ కాల్ చేసి బెదిరింపులు పాల్పడుతున్నట్లు బిల్డర్లు తెలిపారు. పిస్తా హౌస్ వద్ద కలుద్దామని చెప్పి అక్కడికి పిలిచి హైడ్రా రంగనాథ్‌తో కలిసి దిగిన ఫోటోలు చూపిస్తూ, రంగనాథ్ తనకు బాగా దగ్గరని అమీన్పూర్‌లో ఎలాంటి విషయమైనా తననే అడుగుతారని బెదిరింపులకు పాల్పడ్డాడని బిల్డర్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. 'మీ నిర్మాణం జోలికి రావద్దు అంటే తనకు 20 లక్షల రూపాయలు ఇవ్వాలి. లేదంటే హైడ్రా నందు ఫిర్యాదు చేస్తా, ప్రతిరోజు వార్తా పత్రికల్లో మీ నిర్మాణం గురించి తప్పుగా రాయిస్తా' అంటూ బెదిరింపులకు పాల్పడ్డారు. బిల్డర్ల ఫిర్యాదుతో సదరు వ్యక్తిపై అమీన్‌పూర్ పోలీసులు కేసు నమోదు చేశారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation
గురువారం । సెప్టెంబర్ । 5 । 2024



# వరద బాధితులకు అండగా ప్రభుత్వం

- దగ్గరుండి పర్యవేక్షిస్తున్న సిఎం చంద్రబాబు నాయుడు, మంత్రులు
- సహాయక చర్యలు ముమ్మరం చేసిన ప్రభుత్వం
- భూమా శోభా నాగిరెడ్డి ట్రస్ట్ తరఫున రూ.5 లక్షలను వరద బాధితులకు ప్రకటించిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ
- నేడు విజయవాడకి వెళ్లి 43వ వార్డు వరద బాధితులకు అన్నదానం చేయనున్న ఎమ్మెల్యే

**ఆళ్లగడ్డ, సెప్టెంబర్ 04 (పీపుల్స్ మోటివేషన్):-**

ఇటీవల కురిసిన వర్షాలకు విజయవాడలో తలెత్తిన వరదలపై సిఎం చంద్రబాబు నాయుడు, మంత్రులు దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారని, వరద బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఆళ్ళగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ఆళ్ళగడ్డలోని టీడీపి కార్యాలయంలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడారు. వరదల కారణంగా విజయవాడలో ప్రజలు చాలా అవస్థలు పడుతున్నారన్నారు. వరదలో చిక్కుకున్న వారిని చూసి చలించిపోతున్నారన్నారు. సీఎం చంద్రబాబు స్వయంగా వెళ్లి అక్కడి పరిస్థితులను చూసి అక్కడే ప్రజలకు సహాయం చేస్తున్నారని, ఎవరికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఇతర ప్రాంతాల అధికారులను మొత్తం అక్కడికి చేర్చి సహాయక చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. భూమా శోభా నాగిరెడ్డి ట్రస్ట్ తరఫున రూ.5 లక్షలను వరద బాధితులకు అందజేస్తున్నట్లు ప్రకటించారు. గురువారం విజయవాడలోని 43 వ వార్డు లో ఒక ఏరియా ఎంచుకొని అన్నదాన కార్యక్రమం చేపడుతున్నట్లు చెప్పారు. 43వ వార్డు ఎందుకు ఎంచుకుంటున్నామంటే ఆళ్లగడ్డ మున్సిపాలిటీ సిబ్బంది అంతా అక్కడే వరద బాధితుల కోసం కష్టపడుతున్నారని, ఆ ఏరియా ఎంచుకోవడం జరిగిందన్నారు. ఎవరైనా సహాయకులు సహాయం చేయాలనుకుంటే నాతో కలిసి విజయవాడ కు రావొచ్చని పిలుపునిచ్చారు. ప్రజల కోసం ప్రముఖ సినీ యాక్టర్లు, ప్రముఖులు అందరూ సహాయం చేయడానికి భారీ విరాళాలు అందిస్తుండడం సంతోషించదగ్గ విషయమన్నారు. ఈ వరదలకు ముఖ్య కారణం నీరు పారే ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి బిల్డింగ్ లు కట్టేసి వ్యాపారాలు చేయడమేనని ఆరోపించారు. మీరు ఆక్రమించడం వల్ల చాలామంది ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఆళ్ళగడ్డ పరిధిలో ఎవరైనా ప్రభుత్వ భూములు, కాలువలు, కేనాలు కబ్జా చేసి కట్టినా చర్యలు తీసుకుంటానని చెప్పారు. అక్రమంగా నిర్మాణాలు చేపట్టిన వారు ఏ పార్టీ వారైనా ఎంతటి వారైనా సరే వదిలే ప్రసక్తి ఉండదన్నారు.. సరైన ఆధారాలు లేకపోతే కచ్చితంగా కుల్చేస్తామని హెచ్చరించారు. వరద బాధితుల కోసం సహాయకులు ముందుకు రావాలన్నారు. అక్రమ కట్టడాలను ఒక లేడీ ఎమ్మార్వోను బెదిరించి వెనక్కు పంపడం మంచి పద్ధతి కాదన్నారు. శిల్పా వెంచర్ వారికి కూడా నేను ఒకటే చెప్తున్నా మీరు ఏదైనా రైతులకు సంబంధించిన కాలువల స్థలాలను ఆక్రమించి ఉంటే త్వరగా అది క్లియర్ చేసుకోవాలని, లేదంటే అధికారులు తమ పని తాము చేసుకొని వెళ్తారని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ హెచ్చరించారు.



# నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి: సీపీఐ

**నందికొట్కూరు, సెప్టెంబర్ 04 (పీపుల్స్ మోటివేషన్):-**

రాష్ట్రంలో పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే తగ్గించాలని సీపీఐ పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రఘురామమూర్తి, రాధాకృష్ణ డిమాండ్ చేశారు. బుధవారం విషయంపై డిప్యూటీ తహశీల్దార్ కిషోర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ నిత్యవసర వస్తువుల అయిన బియ్యం, కందిపప్పు, నూనె కూరగాయల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని దీనికి తోడు పెట్రోల్ డీజిల్ ధరలు పెరగడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు పేర్కొన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా 14 రకాల వస్తువులను ఇవ్వాల్సిన ప్రభుత్వం నాసిరకం బియ్యం ఇచ్చి చేతులు దులుపుకుంటుందని వారన్నారు. అదేవిధంగా కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తుందే తప్ప పేద ప్రజలకు చేసింది ఏమీ లేదని వారు మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన తర్వాత వంద రోజుల్లోనే దరులను అదుపు చేస్తామని 2014 ఎన్నికల్లో హామీ ఇచ్చినా మోడీ




ప్రభుత్వం 10 సంవత్సరాలు అవుతున్న నేటికీ అమలకు నోచుకోలేదని వారన్నారు. ఈ పది సంవత్సరాల కాలంలో నిత్యవసర వస్తువుల ధరలు అధికంగా పెరగడం వలన సామాన్య ప్రజలు మూడు పూటలు కడుపునిండా తృప్తిగా భోజనం చేయలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యవసర వస్తువుల ధరలను తక్షణమే తగ్గించి ఆహార భద్రత చట్టం అమలుచేసి అర్హులైన పేదవాదులందరికి ఇంటి పట్టాలను మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ మహిళా సంఘం జిల్లా కార్యదర్శి రజితమ్మ, బాను , సులోచనమ్మ, ఏఐటీయూసీ నాయకులు వెంకటేశ్వర్లు, డేవిడ్, రమేష్ దావీదు, వీరితోపాటు ఏఐఎస్ఎఫ్ నాయకులు వినోద్ ,భార్గవ్ ,బన్నీ మధు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ సహితంగా గణేష్ ఉత్సవాలను నిర్వహించుకోవాలి





తహసీల్దార్ : నాగమణి, సీఐ : ఇంతియాజ్ భాష

**డోన్, సెప్టెంబర్ 04 (పీపుల్స్ మోటివేషన్):-**

పర్యావరణాన్ని పరిరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, పర్యావరణ సహిత, ఆరోగ్యకర ఆహ్లాదకర వాతావరణంలో.. వినాయక చవితి, జరిగేలా ప్రజల్లో అవగాహన పెంచాలని చేపట్టాలని అధికారులు నిర్ణంచారు ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి ఆదేశాలతో డి ఎస్ పి ఆధ్వర్యంలోఈసారి వినాయక ఉత్సవాలు ఐదు రోజుల పాటు జరుపుకోవడానికి అనుమతి ఇచ్చినందుకు ఘణేష్ ఉత్సవ కమిటీకి చాలా సంతోషకరమైన విషయం అని తెలిపారు. బుధవారం రోజు రామాలయంలో మున్సిపల్, రెవెన్యూ, పోలీస్, ఫైర్ మరియు అధికారులు సమావేశమై పర్యావరణ రహిత వినాయక చవితి కి తీసుకోవలసిన నిర్ణయాల పై చర్చించారుఈ సందర్భంగా తహసీల్దార్ నాగమణి మాట్లాడుతూ సెప్టెంబర్ మాసంలో జరిగే గణేష్ ఉత్సవాల నిర్వహణకు మట్టితో చేసిన ఉత్సవ విగ్రహాలను మాత్రమే వినియోగించేలా ప్రజలు చైతన్యవంతులు కావాలని పిలుపునిచ్చారు. అందుకోసం కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి జారీ చేసిన నిబంధనల మేరకు.. ముందస్తుగా విగ్రహాల తయారీదారులకు ఇప్పటికే హెచ్చరికలు జారీ చేస్తూ.. విగ్రహాల తయారీని అరికట్టి పర్యావరణ సహిత మట్టిబొమ్మలను మాత్రమే తయారు చేసి అమ్మకాలు చేపట్టేలా చర్యలు చేపట్టామని తెలిపారు. పరిధిలోమట్టివిగ్రహాలను ఏర్పాటు చేసి పూజలు చేసి నిమజ్జనం చేసేలా ప్రజలుధార్మిక సంస్థలు సహకరించాలని కోరారు. మండపాలలో ప్లాస్టిక్ వస్తువులు, కవర్లు, కప్పులు వాడారదని ప్రజలకు సూచించారు.కలెక్టర్ గారి ఆదేశాలతో కాలుష్య నియంత్రణచేపట్టాలి అన్నారు. మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పని రాజ్ మాట్లాడుతూ మండలి కళా జాత ద్వారా మరియు పాఠశాలల్లో, పబ్లిక్ ప్రాంతాల్లో పోస్టర్లు, కరపత్రాలు, మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేపట్టామని పివోపి విగ్రహాల వాడకం వల్ల పర్యావరణానికి జరిగే అనర్థాలు, మట్టి విగ్రహాల వాడకం వల్ల జరిగే లాభాల గురించి తెలియజేస్తున్నామని . ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించే వారిపై ధిక్కార చర్యలు తీసుకుంటామని ఈ విషయంలో ఎన్ఫోర్స్మెంట్ టీమ్ కఠినంగా ఉండాలని సూచించారు.స్వచ్ఛంద సంస్థలు, ఎన్ఫోర్స్మెంట్ టీమ్ సమన్వయంతో అందరం కలసి పనిచేసి.. పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని పిలుపునిచ్చారు మట్టి విగ్రహాల వాడకంతో.. ఆనంద వాతావరణంలో వినాయక చవితి ఉత్సవాలను నిర్వహించుకుకోవాలని గణేష్ ఉత్సవ మండపాల ఏర్పాటు కమిటీ సంఘ సభ్యులతో కూడా సమావేశము చేసి అవగాహన కల్పిస్తూ, మట్టి గణపతి విగ్రహాలు ఏర్పాటుకు ప్రోత్సహిస్తామని తెలిపారు... అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి గణేష్ ఉత్సవాలు సజావుగా కాలుష్య రహితంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గణేష్ ఉత్సవ విగ్రహాల ఏర్పాటు విషయాలకు సంబంధించి.. ఎక్కడైనా ఏవైనా సమస్యలు ఎదురైతే.. వెంటనే అధికారులకు, పోలీసు సిబ్బందికి సమాచారమివ్వలన్నారు. వినాయక ఉత్సవ విగ్రహాలను ఏర్పాటు చేసే నిర్వాహకులు కాలుష్య నియంత్రణ మండలి ఇచ్చే సూచనలను తప్పక పాటించాలన్నారు. గణేష్ ఉత్సవాలకు మట్టి విగ్రహాల వాడకాన్ని ప్రోత్సహిస్తూఅలాగే ఉత్సవాలు జరిగే దగ్గర మంచి మంచి భక్తి పాటలతో, భజన పాటలతో ఉండాలని సూచించారు.ఈ సమన్వయ సమావేశంలో డోన్ అర్బన్ %జ×% ఇంతియాజ్, %ాఖీు% రాజు, మునిసిపల్ %ూాజు%, శనిటరీ ఇన్స్పెక్టర్ బాషా, శ్రీ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు కోట్రికె ఫణిరాజ్, జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు కొట్రికె హరి కిషన్, కార్య అధ్యక్షులు సందు వెంకట రమణ గారు, ప్రధాన కార్యదర్శి హనుమంత రెడ్డి, ఉపాధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, శ్రీనివాసులు, బచ్చు చక్రి, సంఘటన కార్యదర్శి ఈశ్వర్ నాయుడు, కార్యదర్శి ఉదయ్ కిరణ్, డోన్ విశ్వహిందూ పరిషత్, శ్రీరామ్ఉత్సవ కమిటీ మెంబెర్స్ తదితరులు పాల్గొన్నారు.



## వరద బాధితులకు సాయం అందించిన సింగం భరత్ కుమార్ రెడ్డి

అభినందించిన ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ



**ఆళ్లగడ్డ, సెప్టెంబర్ 04 (పీపుల్స్ మోటివేషన్):-**

అకాల వర్షాల కారణంగా విజయవాడలోని వరద బాధితుల కోసం సీఎం సహాయ నిధికి ఆళ్లగడ్డ టౌన్ టిడిపి నాయకుడు సింగం భరత్ కుమార్ రెడ్డి సాయం అందించేందుకు ముందుకొచ్చారు.బి ఈ మేరకు బుధవారం ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ ఆధ్వర్యంలో రూ.10 వేలను ఆళ్లగడ్డ టౌన్ టిడిపి నాయకుడు సింగం భరత్ కుమార్ రెడ్డి విరాళంగా అందించారు. ఎవరైనా దాతలు ఉంటే ముందుకొచ్చి వరద బాధితులకు సహాయం అందించాలని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పిలుపునిచ్చారు. సాయం అందించిన సింగం భరత్ కుమార్ రెడ్డి ని ఎమ్మెల్యే అభినందించారు.

## భారీ వర్షానికి కూలిన మట్టి మిద్దె

**నంద్యాల/రుద్రవరం, సెప్టెంబర్ 04 (పీపుల్స్ మోటివేషన్):-**



మండలంలోని తిప్పారెడ్డి పల్లి గ్రామంలో మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి మట్టిమిద్దే కూలింది. గ్రామానికి చెందిన మద్దూరు వెంకటమ్మ తన మనవరాళ్లతో తనకున్న మట్టిమిద్దెలో జీవనం సాగిస్తున్నారు. చాలా సంవత్సరాల క్రితం నిర్మించిన మట్టి మిద్దె కావడంతో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పూర్తిగ నాని మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి ఒక్కసారిగా కూలిపోయింది. ఆ సమయంలో శబ్దం రావడంతో కుటుంబ సభ్యులు త్రుటిలో ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. అధికారులు కూలిన మట్టి మిద్దెను పరిశీలించిబాధితురాలకు తగిన ఆర్థికసహాయం అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## వరద బాధితులకు సాయం అందించిన సింగతల మహేష్ రెడ్డి

అభినందించిన ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ



**ఆళ్లగడ్డ, సెప్టెంబర్ 04 (పీపుల్స్ మోటివేషన్):-**

అకాల వర్షాల కారణంగా విజయవాడలోని వరద బాధితుల కోసం సీఎం సహాయ నిధికి కొండమాయపల్లె గ్రామానికి చెందిన నాయకుడు సింగతల మహేష్ రెడ్డి సాయం అందించేందుకు ముందుకొచ్చారు. ఈ మేరకు బుధవారం ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ ఆధ్వర్యంలో రూ.10 వేలనుకొండమయపల్లె గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు సింగతల మహేష్ రెడ్డి విరాళంగా అందించారు. ఎవరైనా దాతలు ఉంటే ముందుకొచ్చి వరద బాధితులకు సహాయం అందించాలని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పిలుపునిచ్చారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# అర్ధరాత్రి ఫోన్ కాల్‌కు స్పందించిన ఎమ్మెల్యే

**యువకుడి ప్రాణాలకు తప్పిన ముప్పు**



**శ్రీరంగాపూర్/ వనపర్తి, సెప్టెంబర్ 04 (పీపుల్స్ మోటివేషన్) :**

శ్రీరంగాపూర్ గ్రామానికి చెందిన రాజేష్ అనే యువకుడు రాత్రి కంచిరావుపల్లి పెట్రోల్ బంక్ ఎదురుగా అదుపుతప్పి కింద పడడం జరిగింది అంబులెన్స్ సహాయంతో జిల్లా గవర్నమెంట్ హాస్పిటల్ కి తీసుకెళ్లారు అక్కడి డాక్టర్స్ హైదరాబాద్ నిమ్స్ వ హాస్పిటల్ కి రెఫర్ చేశారు ఇట్టి విషయాన్ని కుటుంబ సభ్యులు రెడ్డి చర్ల శ్రీహరి రాజు కి తెలుపగా వారు స్పందించి వనపర్తి ఎమ్మెల్యే తూడిమేగా రెడ్డి కీ తెలుపగా వెంటనే నిమ్స్ హాస్పిటల్ డాక్టర్స్ కి కాల్ చేసి చెప్పడం జరిగింది చికిత్స అనంతరం రాజేష్ కి ఆరోగ్యం నిలకడగా ఉందని డాక్టర్లు తెలపడం జరిగింది. ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి కి రెడ్డి చర్ల శ్రీహరి రాజు కి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఉత్తమ ఉపాధ్యాయునిగా వెంకటరమణ

**రుద్రవరం, సెప్టెంబర్ 04 (పీపుల్స్ మోటివేషన్):-**

ఉత్తమ ఉపాధ్యాయునిగా వెంకటరమణ ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుబ్బారాయుడు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికైన రుద్రవరం జడ్పీహెచ్ స్కూల్ ఉపాధ్యాయుడు రుద్రవరం గ్రామం లోని జిల్లా పరిషత్ ఉ న్నత పాఠశాల లో గణిత ఉపాధ్యాయులు గా పనిచేస్తున్నారన్నారు. ఉపాధ్యాయుడు వెంకట రమణ 2024 సంవత్సరానికి గాను జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు గా ఎంపిక కావడం జరిగిందన్నారు. ఈనెల 5 వ తేదీ కలెక్టరేట్ లో జరిగే అవార్డు ల కార్యక్రమం లో కలెక్టర్ చేతుల మీదుగా ఈ అవార్డు ను అందుకుంటున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం ఉత్తమ ఉపాధ్యాయునికి అభినందనలు తెలిపారు.

# పౌష్టికాహారంతో మంచి ఆరోగ్యం: సూపర్వైజర్ శకుంతల



**ప్యాపిలి, సెప్టెంబర్ 04 (పీపుల్స్ మోటివేషన్):-**

పౌష్టికాహారంతో మంచి ఆరోగ్యం లభిస్తుందని సూపర్వైజర్ శకుంతల చెప్పారు. ప్యాపిలి మండలంలోని జక్కసానికుంట్ల అంగన్ వాడీ కేంద్రంలో బుధవారం పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శకుంతల హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ప్రతి యేటా పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహిస్తామన్నారు. ఇందులో భాగంగా ఈ ఏడాది కూడా ఈ మాసోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. అంగన్ వాడీ కేంద్రాల పంపిణీ చేసే పౌష్టికహారాన్ని గర్భవతులు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్రమం తప్పకుండా పౌష్టికాహారం తీసుకోవడం వలన ఆరోగ్యవంతమైన శిశువులు జన్మిస్తారన్నారు. గర్భవతులు, బాలింతలకు రక్తహీనత రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పిల్లల బరువు తగ్గకుండా చూడాలన్నారు. గర్భవతులుగా ఉన్న సమయంలో వైద్యుల సూచనలు పాటిస్తూ సరైన పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. గర్భవతులు, బాలింతలు విటమినులు బాగా ఉండే ఆహారం తీసుకోవాలని సూపర్వైజర్ శకుంతల సూచించారు. పిల్లలు ఆరోగ్యవంతంగా ఉంటే మంచి సమాజం నిర్మాణం అవుతుందని ఆమె అభిప్రాయపడ్డారు. గర్భవతులు, బాలింతలు తమ ఆరోగ్య సలహాల కోసం వైద్య సిబ్బందితో పాటు అంగన్ వాడీ సిబ్బందిని కూడా సంప్రదించవచ్చన్నారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కోసం ఐసీడీఎస్ పని చేస్తోందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ కార్యకర్తసుదర్శనమ్మ అంగన్ వాడీ సహాయకురాలు..బాలింత లు, గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు.

# మట్టి గణపతిని పూజిద్దాం.. పర్యవరాన్ని కాపాడుదాం : తెలగంశెట్టి


**అంతరించిపోతున్న కుమ్మరి వృత్తికి పని కల్పిద్దాం**
**ఉప ముఖ్యమంత్రి ఆశయం అందరం నెరవేరుద్దాం**

**పిఠాపురం, సెప్టెంబరు 4 (పీపుల్స్ మోటివేషన్):-**

కొద్ది రోజులలో రాబోతున్న వినాయక చవితి పండక్కు ప్రతి ఒక్కరూ గణపతి మట్టి విగ్రహాలను పూజించాలని జనసేన పార్టీ పిఠాపురం నియోజవర్గం సీనియర్ నాయకులు తెలగంశెట్టి వెంకటేశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వినాయక చవితికి మట్టి విగ్రహాలను పూజించాలని ఆయన సంకల్పం ఆయన ఆశయాన్ని ప్రతి ఒక్కరు నిర్వహిద్దామని. ఈ మట్టి విగ్రహాలు చేయడం వల్ల పర్యావరణానికి పరిరక్షణగా ఉంటుందని అందుకోసం అందరూ ఈ మట్టి గణపతిని వాడాలని తెలగంశెట్టి కోరారు. ఈనాడు కుమ్మరవృత్తి వారికి పని లేక వృత్తి కనుమరుగయ్యె పరిస్థితి ఉందని ఈ మట్టి గణపతులు వాడడం వల్ల వారికి కొన్ని రోజులు పని కల్పించవచ్చని ఆయన తెలిపారు. ఇప్పటికే చేబ్రోలు జనసేన పార్టీ కార్యాలయంలో మట్టి గణపతిని పెట్టి ప్రతిరోజు పూజలు నిర్వహిస్తున్నారని అదే విధంగా ఈ వినాయక చవితికి పవన్ కళ్యాణ్ ఆశయాన్ని అందరు నెరవేద్దామని తెలగం శెట్టి కోరారు.

## ప్రతి పండగ వెనకా ఓ మహోన్నత లక్ష్యం కనిపిస్తుంది..

ప్రతి పండగ వెనకా ఓ మహోన్నత లక్ష్యం కనిపిస్తుంది. ప్రకృతిలో మమేకమవుతూ నేలా-నీరు, చెట్టూ - పుట్ట తదితర ప్రకృతి శక్తులన్నింటినీ ఆరాధించడం అనాధిగా మన సంస్కృతిలో భాగంగా కొనసాగుతూ వస్తోంది. నిజానికి ఇదే మన భారతీయ సంస్కృతి గొప్పదనం..దేశమంతా వినాయక చవిత ఉత్సవాలకు సిద్ధమవుతోంది. పండగలు, సంప్రదాయాల పరిరక్షణతో పాటు సామాజిక



బాధ్యతను కూడా తీసుకోవాల్సిన తరుణమిది. జాగ్రత్తగా గమనిస్తే.. ప్రకృతి శక్తులన్నింటినీ ఆరాధించడం అనాధిగా మన సంస్కృతిలో భాగంగా కొనసాగుతూ వస్తోంది. నిజానికి ఇదే మన భారతీయ సంస్కృతి గొప్పదనం. కాబట్టి ఈ వినాయక చవితి ఉత్సవాల నుంచే కొత్త ఒరవడికి శ్రీకారం చుడదాం.. కాలుష్యానికి కారణమయ్యే, ప్రజలకు ఇబ్బందులు సృష్టించే పద్ధతులను పక్కనబెట్టి, పర్యావరణ హిత గణపతులకు ప్రాధాన్యమిద్దాం..వివిధ రకాల కెమికల్స్, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారు చేసే విగ్రహాల వల్ల తీవ్రమైన కాలుష్యం ఏర్పడుతోంది. మన భక్తి వల్ల మరొకరికి ముప్పు వాటిల్లడం మంచిది కాదు. ఈ చిన్న విషయాన్ని అర్థం చేసుకుంటే చాలు.. మట్టి గణపతి కోసం గట్టి సంకల్పం తీసుకోవచ్చు. గొప్పలకు పోయి మనకు మనమే నష్టం చేసుకునేకంటే.. ఉన్నంతలో పండగ చేసుకొని పది మందికి మంచిని పంచిపెట్టడం మేలు.పర్యావరణ పరిరక్షణపై ప్రపంచవ్యాప్తంగా విస్తృత చర్చ నడుస్తోంది. దీనికి అంత ప్రాధాన్యం వచ్చిందంటే.. మనవల్ల ఎంత నష్టం జరుగుతుందో అర్థం చేసుకోవచ్చు. పర్యావరణాన్ని పరిరక్షించి భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన, అందమైన సమాజాన్ని ఇవ్వాల్సిన బాధ్యత మనపై ఉంది. మనం చేసే పనుల వల్ల ఎదుటివారికి ఏ చిన్న కష్టం రాకూడదు. మన పండగల పరమార్థం కూడా ఇదే.



# శిశువు ఆరోగ్యానికి తొలి 1000 రోజులే కీలకం..







**మండలంలో పౌష్టికాహార మాసోత్సవాలు**
**అంగన్వాడి సెంటర్లో ఘనంగా కార్యక్రమాలు**
**స్త్రీలను గౌరవించడం మన సాంప్రదాయం: సెక్టర్ సూపర్వైజర్**

**యు కొత్తపల్లి/పిఠాపురం, సెప్టెంబర్ 04 (పీపుల్స్ మోటివేషన్):-**

పిల్లల కోసం 'మొదటి 1,000 రోజులు' చాలా ముఖ్యమైన సమయం, ఎందుకంటే ఇది శరీరం మరియు మెదడు యొక్క వేగవంతమైన పెరుగుదల కాలం మరియు అందువల్ల గర్భధారణ సమయంలో మరియు తల్లి పాలివ్వడంలో స్త్రీ యొక్క పోషకాహారం మరియు మొదటి రెండు సంవత్సరాలలో శిశువు యొక్క పోషకాహారం ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం చాలా ముఖ్యమైనదిని. అంగన్వాడి సూపర్వైజర్ తెలిపారు బుధవారం ఉప్పాడ నాయకర్ కాలనీ అంగన్వాడి సెంటర్లో పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహించారు ఈ సందర్భంగా సెక్టార్ సూపర్వైజర్ మాట్లాడుతూ సెప్టెంబరు ఒకటవ తారీఖు నుండి ఈ నెల ఆఖరి వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఆమె తెలిపారు. అదేవిధంగాహాౌశిశువు ఆరోగ్యానికి తొలి 1000 రోజులే కీలకంమని .తల్లిగర్భంలో 270 రోజులు ఎటువంటి లోపాలు తలెత్తకుండా శిశువు ఎదుగుదల ఉండేందుకు, అలాగే పుట్టిన తర్వాత తొలి 730 రోజులు పిల్లలలో రోగ నిరోధక శక్తికి, అనంతరం ఎదుగుదలకు సమతుల్యమైన పోషకాహారం ఎంతో కీలకంమని.మనిషి సంపూర్ణ ఆరోగ్యవంతమైన జీవనానికి, శారీరక, మానసిక ఎదుగుదలకు పుట్టిన తొలినాళ్లలో మొదటి వెయ్యి రోజులలో తీసుకునే సమతుల పోషకాహారమే ఎంతో కీలకమని ఆమె తెలిపారు. గర్భంలో పిండ దశ మొదలైన నాటి నుంచి తల్లిగర్భంలో 270 రోజులు (9 నెలల పాటు) ఎటువంటి లోపాలు తలెత్తకుండా శిశువు ఎదుగుదల ఉండేందుకు, అలాగే శిషువు పుట్టిన తర్వాత తొలి రెండేళ్లు (730 రోజులు) పిల్లలలో రోగ నిరోధక శక్తికి, అనంతరం ఎదుగుదలకు సమతుల్యమైన పోషకాహారం ఎంతో కీలకమని అన్నారు. ఈ 1000 రోజుల పోషణనే ఆ తర్వాత పిల్లలను ఆరోగ్యంగా జీవితకాలం పాటు ఉంచడానికి కూడా తోడ్పాటు అందిస్తుందని ఆయన వివరించారు.బిడ్డకు బలమైన ఆరోగ్యం, తిరుగులేని రోగ నిరోధక శక్తిని అందించడానికి బిడ్డ పుట్టిన మొదటి గంటలోపు తల్లి నుంచి శిశువుకు ముర్రుపాలు పట్టించాలని కోరారు. బిడ్డ పుట్టిన నాటి నుంచి ఆరు నెలలపాటు తల్లిపాలు క్రమం తప్పకుండా ఇవ్వడం ద్వారా పిల్లలలో మానసిక, శారీరక పెరుగుదలతోపాటు సాంక్రమిక వ్యాధుల నుంచి రక్షణ లభిస్తుందని వెల్లడించారు.

**ఉప్పు తక్కువ తీసుకోవాలి..**

బిడ్డతో పాటు తల్లి కూడా సరైన మోతాదులో, సమయానుసారంగా నాణ్యమైన పోషకాహారం తీసుకోవడం ద్వారా మాత్రమే ఆరోగ్యవంతమైన జీవితం సాధ్యమని చెప్పారు. తాజా పండ్లు, కూరగాయలు, పప్పు ధాన్యాలు, కొవ్వు పదార్థాలు తగిన మోతాదులో ప్రతి రోజూ తీసుకోవాలని సూచించారు. ప్రతి రోజూ ఆహారంగా 350 గ్రాముల కూరగాయలు, 150 గ్రాములు తాజా పండ్లతోపాటు ఆహారంలో ఉప్పు శాతం తక్కువ ఉండేలా చూసుకోవాలి. 5 గ్రాముల కంటే తక్కువ ఉప్పు తీసుకోవాలని సూచించారు. ఆహార పదార్థాలను ఎప్పటికప్పుడే వండుకొని తినటం మంచిది. ఒకవేళ నిల్వచేసుకోవాలంటే రిఫ్రిజరేటర్లో 5 డిగ్రీల కంటే తక్కువ ఉష్ణోగ్రతలో నిల్వచేసుకోవాలి. బియ్యం మరీ ఎక్కువగా కడిగితే అందులో ఉన్న సూక్ష్మ పోషకాలు కోల్పోతాయని చెప్పారు. వంటల కోసం రెండు లేదా మూడు రకాల వంట నూనెలు మార్చుతూ వాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బాలింతలు గర్భిణీ స్త్రీలు అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

తెలుగు దినపత్రిక
# పీపుల్స్ మోటివేషన్
People's Motivation
గురువారం । సెప్టెంబర్ 5 । 2024



# వేతన జీవులకు ఆరోగ్య భద్రత కల్పించరా?

తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఉచిత వైద్య సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్‌కు అక్రమాల జబ్బు సోకి మరుగున పడింది. గత మూడేళ్లుగా ఈహెచ్ఎస్ పథకం కింద వైద్య సేవల కోసం వెళ్లే ఉద్యోగులు, ఉపాధ్యాయులకు, పెన్షనర్లకు కొన్ని ఆస్పత్రులు వైద్యం అందించడానికి నిరాకరిస్తున్నాయి. ఈహెచ్ఎస్ పథకానికి సంబంధించి ఆసుప్రతులకు వందల కోట్ల వరకు బకాయిలు ఉండడంతో ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యాలు ఈ పథకం అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయి. దీంతో ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు ప్రీమియంతో కూడిన ఎంప్లాయిస్ హెల్త్ స్కీంను అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఇందుకుగాను ప్రతినెల మూల వేతనంలో 1-2 శాతం ప్రీమియం చెల్లించడానికి సిద్ధంగా ఉన్నామని చెబుతున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 1972 నుంచి అమలవుతున్న సమీకృత వైద్య సహాయ నిబంధనలకు అనుగుణంగా మెడికల్ రీయింబర్స్మెంట్ పథకాన్ని అప్పటి రాష్ట్ర ప్రభుత్వం అమలులోకి తెచ్చింది. దీని ప్రకారం ఉద్యోగ ఉపాధ్యాయులు, పెన్షనర్లు డబ్బులు చెల్లించి వైద్యం పొంది చికిత్స అనంతరం బిల్లులు సమర్పిస్తే నిధులను ప్రభుత్వం విడుదల చేస్తుంది. మొదట ఉద్యోగులకు, పెన్షనర్లకు అమలు చేసిన ఈ పథకాన్ని 2005 మార్చి నుంచి ఉత్తర్వు నెంబర్ 74 ద్వారా ఉపాధ్యాయులకు వర్తింపజేసింది. కానీ పథకం ఉద్యోగులకు స్వాంతన చేకూర్చలేకపోయింది. ఆస్పత్రుల నుంచి బిల్లులు పొందడం తర్వాత వాటిని సమర్పించడం, బిల్లులు మంజూరు కోసం కార్యాలయాల చుట్టూ తిరగడం నెలల తరబడి ఎదురు చూడడం ఇబ్బందికరంగా మారింది. గత ప్రభుత్వ హయాంలో బిల్లుల మంజూరు కోసం తోటి ఉద్యోగులు అధికారులకు లంచాలు చెల్లించాల్సిన పరిస్థితి వచ్చింది. ఉద్యోగులు వైద్య చికిత్సల కోసం వచ్చిన మొత్తం డబ్బులు కాకుండా అందులో సగం వరకే ప్రభుత్వం మంజూరు చేస్తుంది. గుండె జబ్బులు నరాలు, మెదడు సంబంధిత శాస్త్ర చికిత్సలు, డెంటల్ చికిత్సలకు ఎంత ఖర్చయినా ఉత్తర్వు నెంబర్ 397 ప్రకారం రెండు లక్షల రూపాయల వరకే పరిమితి ఉండడంతో ఉచిత వైద్య సేవలు అందని ద్రాక్షగా మారాయి. ఈ వైద్య సేవల పథకం కేవలం కొన్ని ఆసుపత్రులకే పరిమితం కావడంతో ఉచిత వైద్య సేవల పథకాన్ని తేవాలని ఉపాధ్యాయ నేతలు గత తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు. 2014 నవంబర్ 1 నుంచి తెలంగాణ ప్రభుత్వం ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ అమలు పరుస్తోంది. కానీ ప్రయోజనాలు అంతంత మాత్రమే. తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధ్యాయులకు పెన్షనర్లకు గత తొమ్మిదేళ్లుగా గత ప్రభుత్వం అమలు పరిచిన ఎంప్లాయిస్ హెల్త్ స్కీం సరైన ఆరోగ్య భరోసా ఇవ్వలేకపోతున్నది. ఈ పథకం కింద ప్రవేశపెట్టిన హెల్త్ కార్డుల ద్వారా నగదు రహిత చికిత్సలు పొందే వీలు ఉన్నా కూడా ప్రైవేట్ ఆస్పత్రుల నిర్వాకం వల్ల ఉద్యోగులు సరైన వైద్యం పొందలేకపోతున్నారు. కొన్ని కార్పొరేట్ ఆస్పత్రులు తమకు లాభం కలిగించే ట్రీట్మెంట్ మాత్రమే దీని కింద అందిస్తున్నాయి. ఏ ఆస్పత్రిలో ఏ ఏ చికిత్సలు చేస్తున్నారు అనే అంశంపై అవగాహన లేక ఉద్యోగులు ఉపాధ్యాయులు, పింఛనుదారులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రాథమికంగా ఓపీ స్థాయిలో చూపించుకునేందుకు ఆయా జిల్లాలలో 14 వెల్‌నెస్ సెంటర్‌లను ఏర్పాటు చేసినా సరైన వైద్య పరికరాలు యంత్రాలు లేక, మందులు అందక ఉద్యోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాష్ట్రంలో ఈ పథకం కింద కార్పొరేట్ ఆసుపత్రులకు రాష్ట్ర ప్రభుత్వం వందల కోట్ల బకాయిలు పడి, వాటిని చెల్లించకపోవడంతో కార్పొరేట్ ఆస్పత్రులు హెల్త్ కార్డులను అనుమతించడం లేదు. రాష్ట్రంలో ఈహెచ్ఎస్ పథకం సరిగా అమలు కాకపోవడంతో దానికి సమాంతరంగా మెడికల్ రీయింబర్స్మెంట్ పథకాన్ని అమలు పరుస్తున్నారు. ప్రతి ఆరు నెలలకోసారి ఈ పథకాన్ని పొడిగిస్తూ ఈ రెండు ఆరోగ్య పథకాల ద్వారా ఉద్యోగ, ఉపాధ్యాయులకు నామ మాత్రం వైద్య సేవలను అందిస్తున్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో 3.19 లక్షల ఉద్యోగులు, 1.09 లక్షలు ఉపాధ్యాయులు, 2.50 లక్షల మంది పెన్షనర్లు, వీరిపై ఆధారపడిన 15 లక్షల మంది కుటుంబ సభ్యులు ఉన్నారు. వీరందరికీ ఆరోగ్య కార్డుల ద్వారా కార్పొరేట్ స్థాయి ఉచిత వైద్యం అందించడానికి ప్రభుత్వానికి తగిన సహాయ సహకారాలు అందిస్తామని ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు అంటున్నాయి. మూల వేతనంలో 1-2 శాతం సొమ్మును చందాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని ఉద్యోగ సంఘాలు గతంలోనే సంసిద్ధత ప్రకటించాయి. కాబట్టి ఉద్యోగ ఉపాధ్యాయులతో ఫ్రెండ్లీగా వ్యవహరిస్తున్న నూతన ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు కోరినట్లు ఉద్యోగుల జీతాల నుండి కొంత శాతం ప్రీమియం రూపంలో వసూలు చేసి వచ్చిన మొత్తం సొమ్ముకు అంతే మొత్తం సొమ్మును ప్రభుత్వం ఇస్తూ ఒక ట్రస్టు ఏర్పాటు చేసి ఉచిత వైద్య సేవలు అందిస్తే బాగుంటుంది. ఈ పథకాన్ని పకడ్బందీగా అమలు పరిస్తే ఈ వైద్య సేవలను సద్వినియోగం చేసుకుని ఉద్యోగులూ, ఉపాధ్యాయులూ రెట్టింపు ఉత్సాహంతో విధులు నిర్వహిస్తారు.

# విద్యాతాపసి ముద్దు రామకృష్ణయ్య

ఉన్నత ప్రమాణాలు గల విద్యావేత్తగా, సమున్నత ఆశయాలు గల ఉత్కృష్ట వ్యక్తిగా, విద్యారంగానికి సక్రమ దిశా నిర్దేశం చేసేందుకు, నిరంతరం శ్రమించి, జీవితాన్ని విద్యారంగ అభివృద్ధికి అంకితం చేసి, లక్ష్యసాధనలో సిద్ధి పొంది, వినూత్న కార్యక్రమాల సృష్టికర్తగా, పేరెన్నికగన్న బహుముఖ ప్రజ్ఞాశాలి ముద్దు రామ కృష్ణయ్య (1907 అక్టోబర్ 18 -1985 అక్టోబర్ 21). ఆయన అవిభక్త కరీంనగర్ జిల్లాలో గోదావరి నదీ తీరాన వెలసి, నిరంతర వేద ఘోషతో, యజ్ఞ యాగాది హోమ దూమాధులతో, సనాతన సంప్రదాయాలకు అనాదిగా నిలయమైన, మంథని గ్రామంలో, 1907 అక్టోబర్ 18న సాంప్రదాయ పేద కుటుంబాన జన్మించారు. సనాతన ఆచారాలను కాదని, మహా సముద్రాలు దాటి, ఖండాంతరాలలో తిరిగి, వేలాది మందికి క్రమశిక్షణాయుత, బాధ్యత పూర్ణమైన విద్య గురించి, పూర్ణ వ్యక్తిత్వ వికాసాన్ని కలిగించి, పూజ్య "పితాజీ" గా శిష్యకోటికి హృదయాలలో చెరగని ముద్ర వేసిన మహామనిషి రామకృష్ణయ్య. ఆంగ్ల విద్యను నేర్చుకోవడమే గొప్పనైన ఆ రోజుల్లో, జ్ఞాన సముపార్జన ధ్యేయంగా, కటిక దారిద్ర్యాన్ని మరిచి, ఉజ్వల విద్యారంగ భవిష్యత్తు కోసం పరితపించి, ఎన్నో బాలా రిష్టాలను ఎదుర్కొని, ఇంగ్లాండ్ వెళ్లి విద్యాభ్యాసం కోసం ఒక హోటల్ నౌకరుగా, చౌకీదారుగా పనిచేసిన కృషీవలుడు ఆయన. అనంతర కాలంలో తన ప్రతిభకు మెరుగులు దిద్దుకుని, పర భాష పై పట్టు సాధించి, ప్రతిష్ఠాత్మక "బ్రిటిష్ బ్రాడ్కాస్టింగ్ కార్పొరేషన్" (బి. బి. సి) లో, న్యూస్ రీడర్ గా పని చేసిన ప్రతిభాశాలి. సిలోన్, బర్మా, ఇండోనేషియా, ఫిలిప్పైన్స్, అమెరికాలోని పలు రాష్ట్రాలు, ఫ్రాన్స్, ఇటలీ, ఈజిప్ట్, అరేబియా, రష్యా" లాంటి దేశాలు పర్యటించి అక్కడి విద్యను, సంస్కృతి సభ్యత లను, సాంప్రదాయాలను, క్షుణ్ణంగా పరిశీలించి, అనుభవాలను జ్ఞాపకాలను మదిలో నింపుకున్న విజ్ఞాన ఖని ఆయన. అనంతర కాలంలో భారత దేశానికి తిరిగి వచ్చి విజయవాడ "ఆల్ ఇండియా రేడియో"లో అసిస్టెంట్ డైరెక్టర్ గా పనిచేసి తన లక్ష్యం గమ్యం అది కాదని భావించి విద్యారంగాన్ని సమూలంగా మార్చాలని ఎంచి, ఆ రంగానికి సేవ చేయ కృత నిశ్చయుడు అయినారాయన. స్వీయ అభ్యర్థనపై రాష్ట్ర ప్రభుత్వ నిర్దేశానుసారం, నిజామాబాద్ జిల్లా విద్యాధికారిగా, తర్వాత వరంగల్ బీ.ఈ. డీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ గా, పనిచేసి, రాష్ట్రంలో బహుళార్థ సాధక పాఠశాలల ప్రారంభించు, నూతన పథకం నేపథ్యంలో, నేటి జగిత్యాల జిల్లా కేంద్రంలో "మల్టీ పర్పస్" ( బహుళార్థసాధక ఉన్నత పాఠశాలల) ప్రిన్సిపల్ గా తానే స్వయంగా, కోరుకుని, 1958 - 59 విద్యా సంవత్సరంలో నియుక్తులు అయినారు. "ఓల్డ్ హై స్కూల్" గా నేడు చిర పరిచితమైన జగిత్యాల బహుళార్థ సాధక ఉన్నత పాఠశాలలో ఆ రోజులలో "వందమంది ప్రజ్ఞా వంతులైన ఉపాధ్యాయ బృందానికి" మార్గ నిర్దేశం, "రెండు వేల మంది విద్యార్థులకు" విద్యా బోధన గరపడానికి అంకితభావంతో, చిత్తశుద్ధితో, సమయ పాలనతో, సాధికారత యుక్త, క్రణ శిక్షణతో పని చేశారంటే, అది సామాన్యమైన విషయమేమీ కాదు. అరుదైన వ్యక్తిత్వం, హాస్య భరిత ప్రసంగం, నిస్వార్థం, మానవత్వం, సౌమ్య సామాన్య జీవితం, నిరాడంబరం, మూర్తీభావించిన ముద్దుగారే ఆయన ఆదర్శ జీవితం, ఎన్నో జీవితాలను ప్రభావితం చేసి, బంగారు బాటలో పయనింప చేసింది. 26 - 6 - 1965 వరకు పదవీ విరమణ చేసే సమయం వరకు, వందలాది మంది విద్యార్థులను తీర్చి దిద్ది, వారి అభిమానానికి పాత్రుడై, ప్రేమాభిమానాలతో "పితాజీ" అని పిలిపించుకున్న ముద్దు రామకృష్ణయ్య, విద్యా బోధనతో పాటు పాఠశాల రూపురేఖలను మార్చారు. "ఈత కొలను" నిర్మించి, అన్ని "తరగతి గదులలో", ఆనాడే "స్పీకర్ లను" అమర్చి, పెద్ద కంట్రోల్ పెట్టెలను తన గదిలో అమర్చి, అక్కడి నుండే అంటే తన చాంబర్ నుండి, "నేరుగా ప్రత్యేక విద్యార్థితో మాట్లాడే", ఆధునిక సాంకేతిక పోకడలు ఆనాడే ప్రవేశ పెట్టి ఆచరించిన, పితాజీ అమూల్య సేవలకు గుర్తింపుగా, జ్ఞాపకంగా, కృతజ్ఞతా పూర్వకంగా, రామకృష్ణయ్య "శత జయంతి వేడుకలను" ఘనంగా నిర్వహించారు. అదే స్ఫూర్తితో రామకృష్ణయ్య శిష్యుడైన, గత జగిత్యాల మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం విగ్రహ దాతగా, జగిత్యాల ఓల్డ్ హై స్కూల్ లో 2010 వ సంవత్సరం సెప్టెంబర్ 7వ తేదీ మంగళవారం "పితాజీ" "విగ్రహావిష్కరణ" గావించారు. రామకృష్ణయ్య ప్రియ శిష్యుడైన సూరజ్ శివ శంకర్ నిర్వహణలో, నాటి మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం అధ్యక్షతన, జిల్లాకు చెందిన ఉన్నత విద్యాశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు విగ్రహ ఆవిష్కర్తగా, జగిత్యాల ఎమ్మెల్యే ఎలగందుల రమణ, మాజీ మంత్రి తాడిపర్తి జీవన్ రెడ్డి, నాటి జగిత్యాల ఆర్. డి. ఓ అమయ్ కుమార్, కరీంనగర్ జిల్లా విద్యాశాఖ అధికారి రమేశ్వర్ రాజు అదిగా ప్రముఖులు కార్యక్రమంలో భాగస్వాములై రామకృష్ణయ్యకు ఘన నివాళులు అర్పించారు, అరుదైన గౌరవం కల్పించారు.

# హత్యాచారాలకు ముగింపు ఎప్పుడు?

నిర్భయ ఘటనతో నిందితులకు ఉరిశిక్ష, దిశా కేసులో నిందితులకు ఎన్‌కౌంటర్ జరిగిపోయింది. అయినా ఈ దారుణ , మారణ ఘటనలు ఆగిపోయాయా? కొంతలో కొంత మేర అయినా తగ్గాయా? రెట్టింపు అయ్యాయి తప్ప తగ్గలేదు. హత్యాచారాలు పెరిగినా మన నినాదం, విధానంలో ఏ మార్పు రాలేదు. ఇటీవల ఆర్జీకర్ ఆసుపత్రిలో ట్రెయినీ డాక్టర్‌పై హత్యాచార ఘటనలో నిందితుడికి ఉరిశిక్ష వేయండి అని డిమాండ్ ఒక్కటే.. సమస్యకు మూలం అని ఆలోచించకుండా ఆవేశపూరిత డైలాగ్‌లతో ముందుకు వెళ్తే, రేపు మన ఇంట్లోనే ఓ దీపం ఆరిపోవచ్చు. ఇక హత్యాచారాలు జరిగితేనే అవి తీవ్రమైనవిగా ఉంటేనే స్పందించేలా జనాలను మీడియా ట్యూన్ చేసింది. హాస్టల్ బాత్రూంలో హిడెన్ కెమెరాలు ఉన్నాయని, అమ్మాయిలు ఆందోళన చేస్తే ఎవరూ స్పందించలేదు.. ఇలాంటి ఘటనలతో కలత చెంది ఓ అమ్మాయి ఆత్మహత్య చేసుకుంటే గాని స్పందించని స్థితికి వచ్చేశాం. వీటన్నింటికి పరిష్కార మార్గం ఆలోచించకపోతే ఆడబిడ్డలు మన దేశంలో మ్యూజియంలో చూసుకునే వాళ్లలా మారిపోతారు. కోల్‌కతా మెడికో ఘటనపై దేశం స్పందించిన విధానం ఓ ఆశను రేకెత్తించింది. ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు దేశమంతా నిరసనలు తెలపడం ఆశను తట్టిలేపితే.. కేవలం ఓ హత్యాచారం జరిగినప్పుడు మాత్రమే స్పందించే విధానం కలిచివేసింది. నిర్భయ ఉదంతం తర్వాత మళ్లీ అదే స్థాయిలో అనేక ఘటనలు చోటు చేసుకునున్నా.. మళ్లీ అదే స్థాయిలో స్పందన వ్యక్తం కాలేదు. మీడియా కొన్నింటికి మాత్రమే ప్రాధాన్యత ఇవ్వడం వలన జనాలు కూడా వాటిపై మాత్రమే భావావేశాన్ని ప్రదర్శిస్తున్నారు. దేశంలో నిత్యం వందలాది యువతులు కిడ్నాప్ అవుతున్నారు.. లైంగిక దాడులకు గురి అవుతున్నారు. కేవలం హత్యాచార విషయంలో మాత్రమే సమాజం, జనం ఎందుకు తీవ్ర భావోద్వేగాన్ని వెలిబుచ్చుతున్నారు? 2019-2023 మధ్యలోనే 13.13 లక్షల మంది ఆడపిల్లలు మిస్సయ్యారు. 2022లో 62,099 మంది బాలికలు కిడ్నాప్ అయినట్టు %చీజ=దీ%- (జాతీయ నేర గణంకాల నివేదిక) గణాంకాలే చెబుతున్నాయి. గత మూడేళ్లలో భారతదేశంలో కనిపించకుండా పోయిన ఆడవాళ్ల సంఖ్య 31,000 మంది. వీళ్లలో 2,944 మంది 18 ఏళ్ల వయస్కులే. వీళ్లు ఏమైపోతున్నట్టు..? ఎక్కడికి వెళ్తున్నట్లు..? గణాంకాలతో సహా విషయాలు బయటకు వస్తున్నా.. ఎందుకు ఎవరూ స్పందించడం లేదు..? తీవ్రమైన హత్యాచారం అయితేనే స్పందించే దశకు సమాజం చేరుకోవడం విషాదం. ప్రపంచీకరణకు ద్వారాలు తెరిసినప్పుడే ఈ దుస్థితి దేశంలోకి ఎంట్రీ పాస్ తీసుకున్నది. 90వ దశకంలోనే మానవ సంబంధాలను కత్తిరించింది. దాని దుష్ప్రభావాలు మెల్లగా కనిపిస్తూనే ఉన్నాయి. అదే ఇంట్లో వావి వరసలకు విలువ లేకుండా చేసింది. అందులో భాగమే.. ఓ ప్రవాసనంలా కొనసాగుతోన్న హత్యాచార ఘటనలు. సామాజిక మాధ్యమాల్లో కనిపించే అభ్యంతరకర సన్నివేశాలు, సినిమాల్లో వచ్చే కొన్ని సీన్స్. ఎంత అభ్యంతరకరంగా ఉంటున్నాయో చూస్తూనే ఉన్నాం. వీటిని ప్రపంచీకరణ పరిచయం చేసింది. ప్రపంచీకరణ మానవ సంబంధాలను దెబ్బతీయడమే కాదు.. అమ్మాయిలను అంగడి సరకు చేసేసిందనేది ఓపెన్ సీక్రెట్. స్త్రీ శరీరాన్ని రెచ్చగొట్టే సరకుగా, స్త్రీని ఎంజాయ్ బుల్ ఫ్లెష్‌గా స్థిరపరిచే భావనను ప్రపంచీకరణ తీసుకొచ్చింది. ఎప్పుడో పదేళ్ల కిందట నిర్భయ ఘటన జరిగినప్పుడు ...దేశమంతా కదిలి ప్రత్యేక చట్టం కోసం డిమాండ్ చేసింది. దాంతోనే నిర్భయ చట్టం అమల్లోకి వచ్చింది.. కానీ, చట్టం అమల్లోకి వచ్చినా హత్యాచారాలకు బ్రేక్ పడిందా? మొన్నటి నిర్భయ నుంచి నిన్నటి అభయ వరకు హత్యాచార ఘటనల పరంపర కొనసాగుతూనే ఉంది. చట్టం కొందరికి చుట్టంలా మారింది. ఈ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేస్తే ఇవేవీ ఉండవని చెప్పే అమాయక జనం ఇంకా ఉన్నారు.. అలాగే, దారుణ ఘటనలకు పాల్పడిన నిందితుడినీ అక్కడిక్కడే ఎన్‌కౌంటర్ చేస్తే మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృత్తం కావని చెప్పే ఆవేశం స్టార్లూ ఉన్నారు. సత్వర చర్యల పేరిట దూకుడు మాని యావత్ సమాజం హత్యాచారాలపై శాశ్వత పరిష్కారం తీసుకోకపోతే.. ఆడబిడ్డలు మన దేశంలో మ్యూజియంలో చూసుకునే వాళ్లలా మారిపోతారు.

# వరదబాధితులను ఆదుకోవడంలో విఫలం

**ముఖ్యమంత్రిగా చంద్రబాబు అనర్హుడు**

**నీటమునిగిన పలు కాలనీల్లో జగన్ పర్యటన**

**విజయవాడ,సెప్టెంబర్4(పీపుల్స్ మోటివేషన్):**

వరద బాధితులను ఆదుకోవడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఫెయిల్ అయ్యారని మాజీ సీఎం జగన్ విమర్శించారు. బాధితులను ఆదుకునేందుకు ఏమీ చేయడం లేదని అన్నారు. ఎక్కడా రిలీఫ్ క్యాంపులు లేవని, నిరాశ్రయులైన వారిని తరలించడం కూడా జరగడం లేదని అన్నారు. ముఖ్యమంత్రి పదవిలో ఉండడానికి చంద్రబాబు అనర్హుడని అన్నారు. అధికారంలోకి వచ్చి 4 నెలలు అవుతున్నప్పటికీ.. అధికారులు అందరికీ తనకు నచ్చినట్లుగా పోస్టింగ్‌లు ఇచ్చుకున్నారని అన్నారు. అలాంటి అధికారులు తప్పు చేసేలా చంద్రబాబు ఎలా వ్యవహరించారని జగన్ ప్రశ్నించారు. విజయవాడ లోని న్యూ రాజరాజేశ్వరి పేటలో నీట మునిగిన కాలనీల్లో వైఎస్ జగన్ పర్యటించారు. అక్కడ వరద బాధితులతో మాట్లాడారు. ఆ తర్వాత మీడియాతో మాట్లాడారు. ఇది పూర్తిగా మ్యాన్ మేడ్ ఫ్లడ్స్ అని జగన్ మరోసారి పునరుద్ఘాటించారు. క్రిష్ణా నది కరకట్ట మీద ఉన్న చంద్రబాబు ఇంటిని ముంపు నుంచి కాపాడేందుకే క్రిష్ణాలోని నీటిని బుడమేరులోకి గేట్లు ఎత్తి వదిలారని జగన్ మరోసారి చెప్పారు. దాని వల్లనే బుడమేరు నుంచి వరద విజయవాడను ముంచెత్తిందని అన్నారు. గురువారమే వరద రాబోతోందని తెలిసినప్పుడు.. డ్యామ్ మేనేజ్‌మెంట్ ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. అసలు ప్రణాళికబద్ధంగా వ్యవహరించి ఉంటే పరిస్థితి ఇలా ఉండేది కాదని జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. రాజరాజేశ్వరి పేట వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన ఆయన.. బాధితులను పరామర్శించారు. అనంతరం.. చంద్రబాబు సర్కార్ అలసత్వంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్షాలు, వరదల గురించి ముందస్తు సమాచారం ఉంది. అయినా కాస్తో కూస్తో ఆదుకునే ప్రయత్నమూ చేయలేదు. ఎక్కడా రిలీఫ్ క్యాంప్‌లు లేవు. ప్రజలపై చంద్రబాబుకు కనికరం లేదు. విజయవాడలో ఏ కాలనీకి వెళ్లినా.. ఇదే పరిస్థితి కనిపిస్తోంది. వరదతో చంద్రబాబు ఇల్లు మునిగిపోయింది. తన ఇంట్లో ఉండే పరిస్థితి లేదు కాబట్టే కలెక్టరేట్ కార్యాలయంలో ఉండి బిల్డప్ ఇస్తున్నారు.



# వరదప్రాంతాల్లో మంత్రి జూపల్లి పర్యటన

**అందరికీ అండగా ఉంటామని హామీ**

**నాగర్‌కర్నూల్,సెప్టెంబర్4(పీపుల్స్ మోటివేషన్):**

వరద బాధితులకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని, ఎవరూ కూడా అధైర్యపడొద్దని ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మూడు రోజుల క్రితం కురిసిన అతి భారీ వర్షాలతో నాగర్‌కర్నూల్ జిల్లా అతలాకుతలమై, ఆస్తి, పంట నష్టం జరిగిన నేపథ్యంలో మంత్రి జూపల్లి కృష్ణారావు బుధవారం వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. కొల్లాపూర్ మున్సిపాలిటీ పరధిలోని చౌటబెట్ల, నర్సింగరావుపల్లి, తాళ్ల నర్సింగాపూర్ గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు.ముంపుబారిన పడ్డ పంట పొలాలు, కోతకు గురైన రోడ్లు, తెగిపోయిన బ్రిడ్జిలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ÷ూష్ట్ర వ్యాప్తంగా సుమారు రూ.6 వేల కోట్ల నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక అంచనా అని, ఇది ఇంకా పెరిగే అవకాశం ఉందన్నారు. ఇంతటి విపత్తుపై తక్షణమే కేంద్ర ప్రభుత్వం స్పందించి జాతీయ విపత్తుగా ప్రకటించాలన్నారు ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణలో పర్యటించి సాయాన్ని ప్రకటించాలని కోరారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# బోకోహరామ్ మిలిటెంట్ల ఘాతుకం

### విచ్చలవిడి కాల్పుల్లో వందమంది అమాయకుల మృతి

**న్యూఢిల్లీ,సెప్టెంబర్4(పీపుల్స్ మోటివేషన్):**

మిలిటెంట్ల దాడుల్లో 100 మందికి పైగా మృతి చెందిన ఘటనా ఆఫ్రికా దేశం నైజీరియాలో చోటు చేసుకుంది. ఈశాన్య రాష్ట్రం యోబేలో బొకోహరమ్ మిలిటెంట్లు గ్రామాలపై విరుచుకుపడ్డారు. యోబేలోని తర్మువా కౌన్సిల్ ప్రాంతంలో 60 మంది ఉగ్రవాదుల బైకులపై వచ్చి గ్రామస్థలపై దాడి చేశారు. ఇళ్లలోకి చొరబడి విచక్షణ రహితంగా కాల్పులు జరిపారు. భవనాలను తగలబెట్టి బీభత్సం సృష్టించారు. ఈ ఘటనలో 102 మంది చనిపోయినట్లు అక్కడి పోలీసులు గుర్తించారు. ఇంకా చాలా మంది జాడతెలియలేదని, మృతుల సంఖ్య మరింతా పెరిగే అవకాశం ఉందని పోలీసులు తెలిపారు. 2009 లో నైజీరియా ప్రభుత్వంపై తిరుగుబాటుకు దిగిన బొకోహరమ్ మిలిటెంట్లు తరచూ గ్రామస్థులపై దాడులకు పాల్పడుతున్నారు. బొకోహరమ్ కార్యకలపాల గురించి గ్రామస్థులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో నిఘా వర్గాలు అనేక మంది బొకోహరమ్ సభ్యులను మట్టుబెట్టారు. అందుకు ప్రతికారంగానే దాడులకు పాల్పడినట్లు గ్రామస్థులు తెలిపారు.

# వయనాడ్‌కు రాహుల్ నెల జీతం విరాళం

### కేరళ కాంగ్రెస్‌కు అందనున్న సాయం

**న్యూఢిల్లీన్యూఢిల్లీ,సెప్టెంబర్4(పీపుల్స్ మోటివేషన్):**

లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ ఎంపీ, ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ మరోసారి తన పెద్ద మనసు చాటుకున్నారు. కేరళలో ఇటీవల విలయం సృష్టించిన వయనాడ్ కొండచరియల బాధితులకు ఒక నెల జీతాన్ని విరాళంగా ప్రకటించారు. వయనాడ్‌లో పునరావాసం కోసం కార్యక్రమాలు చేపడుతున్న కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీకి (కేపీసీసీ) ఈ సాయాన్ని ఆయన అందజేయనున్నారు. వయనాడ్ కొండచరియల బాధితుల కోసం చేస్తున్న ప్రయత్నాలకు తనవంతు మద్దతుగా ఈ సాయం చేస్తున్నట్టు ఈ సందర్భంగా రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. ఒక నెల జీతం రూ. 2.3 లక్షల మొత్తాన్ని అందిస్తున్నట్టు వెల్లడించారు. కాగా జులై 30న వయనాడ్‌లో పెను ప్రకృతి విపత్తు జరిగిన విషయం తెలిసిందే. ఊళ్లకు ఊళ్లే కొట్టుకుపోయాడు. వందలాది మంది చనిపోయారు. వందలాది ఇళ్లు నేలమట్టం అయ్యాయి. ఈ బాధితుల్లో 100 మంది ఇళ్లు కట్టుకోవడానికి కాంగ్రెస్ పార్టీ సాయం చేస్తుందని రాహుల్ గాంధీ ఇటీవలే వాగ్దానం చేశారు. ఈ హామీలో భాగంగానే కాంగ్రెస్ పార్టీ విరాళాలు సమీకరిస్తోందని, రాహుల్ గాంధీ ఇచ్చిన సాయం కూడా ఈ సహాయ నిధులోకి చేరుతుందని కేపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎం లిజూ తెలిపారు. కాగా నిధుల సేకరణలో భాగంగా 'స్టాండ్ విత్ వయనాడ్-ఐఎన్‌సీ' అనే మొబైల్ యాప్‌ను రూపొందించామని లిజూ ఒక ప్రకటనలో తెలిపారు. ఇక వయనాడ్‌లో పునరావాస పనులకు సంబంధించిన పురోగతిని కాంగ్రెస్ ఎంపీ కే సుధాకరన్ స్వయంగా పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. విరాళాలను అందజేసే కాంగ్రెస్ పార్టీ విభాగాలు, అనుబంధ సంస్థలు, ఎంపీలు, ఎమ్మెల్యేలు గుర్తిస్తామని ఆయన చెప్పారు. మొబైల్ యాప్ ద్వారా కాంగ్రెస్ కార్యకర్తలు, మద్దతుదారులు, నాయకులు నేరుగా విరాళాలను ట్రాన్స్‌ఫర్ చేయవచ్చునని పేర్కొన్నారు. విరాళం అందిన వెంటనే ఎస్ఎంఎస్ ద్వారా దాతకు మెసేజ్ వెళ్తుందని, కేపీసీసీ అధ్యక్షుడు కే సుధాకరన్, అసెంబ్లీలో ప్రతిపక్ష నేత వీడీ సతీశన్ సంతకాలతో డిజిటల్ రసీదు వస్తుందని క్లారిటీగా చెప్పారు. ఇటీవల కేరళలోని వాయనాడ్ జిల్లా భారీ వర్షాలకు అతలాకుతలం అయ్యింది. మెరుపు వరదలు కొండచరియలు విరిగిపడడానికి కారణమయ్యాయి. ఈ పెను విపత్తులో కొన్ని ఊళ్లు కొట్టుకుపోయాయి. 200 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. చాలా మంది ఇళ్లను కోల్పోయారు. జీవనోపాధికి దూరమయ్యారు. రోడ్లు, కమ్యూనికేషన్ వ్యవస్థ అన్నీ దెబ్బతిన్నాయి.

# సిరిసిల్లలో పవర్ లూం క్లస్టర్ ఏర్పాటు చేయండి

### కేంద్ర జౌళిశాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌ను కోరిన బండి

**న్యూఢిల్లీ,సెప్టెంబర్4(పీపుల్స్ మోటివేషన్):**


సిరిసిల్లలో పవర్ లూం క్లస్టర్ ఏర్పాటు చేయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కేంద్రాన్ని కోరారు. ఈ మేరకు ఢిల్లీలో కేంద్ర జౌళిశాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌ను బుధవారం నాడు బండి సంజయ్ కలిశారు. పవర్ లూం క్లస్టర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. నేషనల్ హ్యాండ్లూం డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నేతన్నలు కొనుగోలు చేసేందుకు అవసరమైన ముడిసరుకు డిపో(యార్న్ డిపో)ను ఏర్పాటు చేయాలని రిక్వెస్ట్ చేశారు. ఫ్యాషన్ పెరిగిపోయి, సంప్రదాయ ఉత్పత్తులకు పోటీ పెరిగిపోయిందని, దాంతోపాటు ముడిసరుకు ధరలు పెరగడంతో ఉత్పత్తుల ధర అధికం అవుతుందన్నారు. కనుక ముడిసరుకు ఖర్చులు పెరగడంతో చేనేత కార్మికులు తీవ్రమైన ఆర్దిక ఇబ్బందులు పడుతున్నారని.. వారికి సబ్సిడీని 80 శాతం మేరకు పెంచాలని బండి సంజయ్ కోరారు. సిరిసిల్లలో పవర్ లూం క్లస్టర్ ను ఏర్పాటు చేస్తే, స్థానికంగా వేలాది మంది చేనేత కార్మికులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. సంప్రదాయ మెషీన్లు కాకుండా, ఆధునిక యంత్రాలు వారికి అందిస్తే.. ఉత్పాదకత పెరుగుతుందని గిరిరాజ్ సింగ్ కు తెలిపారు. కార్మికులు సాధ్యమైనంత త్వరగా నేత ఉత్పత్తులను అందిస్తూ, అప్పుల బాధ లేకుండా కుటుంబాన్ని పోషించుకుంటారని పేర్కొన్నారు. నాణ్యమైన వస్త్రాలను అందించడంతోపాటు వారి మధ్య ఆరోగ్యకరమైన పోటీతత్వాన్ని పెంచుతాయన్నారు. పావలా వడ్డీకే రుణాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. తన అభ్యర్థనపై గిరిరాజ్ సింగ్ సానుకూలంగా స్పందించారని.. యార్న్ డిపో ఏర్పాటుతోపాటు పవర్ లూం క్లస్టర్ మంజూరుపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామన్నట్లు తెలిపారు. 80 శాతం సబ్సిడీ, పావులా వడ్డీకే రుణాలు వంటి అంశాల అమలు సాధ్యాసాధ్యాలపై ఉన్నతాధికారులతో చర్చించి కేంద్ర మంత్రి నిర్ణయం తీసుకుంటారన్నారు.

# యుద్ధప్రాతిపదికన సహాయ పునరావాసం

### నిరంతరంగా శ్రమిస్తున్న పారిశుధ్య సిబ్బంది
### స్పీడుగా బురద తొలగింపు...వీధుల శుభ్రం చేసే పని
### పనుల కోసం 2,100 మంది పారిశుద్ధ్య సిబ్బంది ఏర్పాటు
### వ్యాధులు ప్రబలకుండా 62 మెడికల్ క్యాంపులు ఏర్పాటు
### 179 మంది సీనియర్ అధికారులకు ఇన్‌ఛార్జులుగా బాధ్యతలు
### బాధితులకు నిరంతరాయంగా ఆహారం, నీటి సరఫరా
### వైకాపా బురద రాజకీయాలపై ఆగ్రహం
### వరద ప్రాంతాల్లో పర్యటించాలని అమిత్‌షాకు వినతి
### మీడియా సమావేశంలో సిఎం చంద్రబాబు వెల్లడి

**విజయవాడ,సెప్టెంబర్4(పీపుల్స్ మోటివేషన్):**

వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయ చర్యలు ముమ్మరంగా సాగుతున్నాయని సీఎం చంద్రబాబు తెలిపారు. సిబ్బంది నిరంతరాయంగా పనిచేస్తున్నారని, అధికారులు కూడా అక్కడే ఉండి పర్యవేక్షిస్తున్నారని అన్నారు.విజయవాడలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఎక్కడ ఎలాంటి అవసరమొచ్చినా తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. బురద తొలగింపు పనులు ప్రారంభమయ్యాయని చెప్పారు. 62 మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 2,100 మంది పారిశుధ్య సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వందకుపైగా ఫైరిరజన్లు సహాయక చర్యలో పాల్గొన్నాయని, పొక్లెయిన్లు, టిప్పర్ల ద్వారా వేస్టేజ్‌ను తరలిస్తున్నామని తెలిపారు. సహాయచర్యల్లో 32 మంది ఐఏఎస్‌లు పనిచేస్తున్నారు. 179 సచివాలయాలకు 179 సీనియర్ అధికారులకు ఇన్‌ఛార్జులుగా పెట్టాం. ఎవరైనా చనిపోతే మృతదేహాలను బంధువులకు అప్పగిస్తున్నాం. మృతుల కుటుంబాలకు రూ.5లక్షల పరిహారం అందించాలని ఆదేశాలిచ్చాం. మంగళవారం 9,09,191 ఆహార ప్యాకెట్లు పంపిణీ చేశాం. బుధవారం ఇప్పటి వరకు 6లక్షల ఆహార ప్యాకెట్లు పంపిణీ చేశాం. 8.50లక్షల వాటర్ బాటిళ్లు, 3లక్షల లీటర్ల పాలు, 5లక్షల బిస్కెట్ ప్యాకెట్లు అందించాం. 5లక్షల మందికి భోజన ఏర్పాట్లు చేశాం. గర్భిణిలకు ప్రత్యేక వైద్యం అందించాలని ఆదేశాలిచ్చామని వివరించారు. విజయవాడకు బుడమేరు ప్రధాన సమస్యగా తయారైందన్నారు. ప్రధానంగా ఆక్రమణల కారణంగా అది పంజా విసిరిందన్నారు. చిన్న చిన్న వాగులన్నీ కలిసి బుడమేరు పెద్దదిగా మారింది. అటు కృష్ణానది, ఇటు బుడమేరు కలిసి విజయవాడను ముంచెత్తాయి. బుడమేరును గత ప్రభుత్వం పట్టించుకోలేదు. ఐదేళ్లపాటు ఏం చేశారని వైకాపా నేతల్ని ప్రశ్నిస్తున్నాం. వాగులను కబ్జా చేయడమే ఈ దుస్థితికి కారణం. ఆఖరికి పోలవరం కాలువలోనూ మట్టిని తవ్వేశారు. బుడమేరు నీరు కొల్లేరు, కృష్ణానదికి వెళ్లేలా చర్యలు తీసుకుంటాం. బుడమేరు ప్రవాహ దారిలో కాలువలు, వాగుల్లో కబ్జాలు తొలగిస్తాం. ఇలాంటి విపత్తులను అందరూ సమష్టిగా ఎదుర్కోవాలి. వరద బాధితులు అందరికీ న్యాయం చేస్తాం. రేపు ఉదయానికి వరద పూర్తిగా తగ్గిపోతుందని చంద్రబాబు తెలిపారు. అమరావతి మునిగిపోయిందని తప్పుడు ప్రచారం చేయడం సరికాదన్నారు. ఇలాంటి రాజకీయ నేరస్తులను, తప్పుడు ప్రచారం చేసేవారిని సంఘ బహిష్కరణ చేయాలన్నారు.. వైకాపాలాంటి పార్టీకి రాష్ట్రంలో ఉండే అర్హత లేదు. సాయం చేయకపోగా నిందలేసి.. తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ప్రజల కోసం నేను యజ్ఞం చేస్తుంటే.. వైకాపా నేతలు రాక్షసుల్లా అడ్డం పడుతున్నారు. ప్రజలకు సేవ చేస్తూ.. రాక్షసులతో యుద్ధం చేయాల్సి వస్తోంది. ఇకనైనా బురద జల్లడం ఆపి ప్రజలకు క్షమాపణ చెప్పాలని అన్నారు. కేంద్రమంత్రి అమిత్ షాతో ఫోన్లో మాట్లాడాను. వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించాలని కోరా. విజయవాడ, అమరావతి ముంపు బారిన పడకుండా కార్యాచరణ రూపొందిస్తాం. వరద బాధితులను బోట్లలో తీసుకెళ్లడం కోసం డబ్బులు అడిగితే అరెస్టు చేసి కేసులు పెడతామని హెచ్చరించారు. ప్రైవేటు బోట్ల వాళ్లు కూడా డబ్బులు వసూలు చేయెుద్దని చెప్పారు. నిత్యావసర వస్తువుల ధరలు పెంచుకుండా ఉండేలా ప్రణాళిక రూపొందించాం. కూరగాయల ధరలు ప్రభుత్వమే ఫిక్స్‌డ్ రేట్ పెడుతుంది. సాయంత్రం లేదా గురువారం నుంచి నిత్యవసర వస్తువుల పంపిణీ చేపడతాం. వివిధ ఉద్యోగ సంఘాలు ఒక్క రోజు జీతం విరాళం ఇవ్వడానికి ముందుకొచ్చాయని చంద్రబాబు తెలిపారు.




# ఆర్టీసీ ప్రయాణికులు పదిశాతం డిస్కౌంట్

### విజయవాడ-హైదరాబాద్ రూట్‌లో వర్తింపు

**హైదరాబాద్,సెప్టెంబర్4(పీపుల్స్ మోటివేషన్):**

భారీ వర్షాలు, వరదలు తెలుగు రాష్ట్రాలను అతలాకుతలం చేస్తున్నాయి. దీంతో రెండు రాష్ట్రాల మధ్య రాకపోకలు సాగించే ప్రయాణికులు గత కొన్ని రోజులుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ ఆర్టీసీ కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్-విజయవాడ మధ్య రాకపోకలు సాగించే ప్రయాణికులకు టికెట్ ధరలో 10 శాతం రాయితీ ఇవ్వనున్నట్టు ప్రకటించింది. రాజధాని, ఏసీ, సూపర్ లగ్జరీ బస్సులలో ఈ రాయితీ వర్తిస్తుందని తెలిపింది. ముందస్తు రిజర్వేషన్ కోసం టికెట్లు బుక్ చేసుకోవాలని ఆర్టీసీ అధికారులు సూచించారు. ఇదిలా ఉండగా.. ఇటీవల భారీ వర్షాల నేపథ్యంలో వరదలు పోటెత్తడంతో హైదరాబాద్ ? విజయవాడ మధ్య రాకపోకలు నిలిచిపోయిన విషయం తెలిసిందే. దాదాపు 36 గంటల పాటు రాకపోకలు స్తంభించాయి. వరద ఉధృతి స్వల్పంగా తగ్గడంతో మళ్లీ రాకపోకలు మొదలయ్యాయి. ఈ క్రమంలోనే తెలంగాణ ఆర్టీసీ ప్రయాణికులకు టికెట్లపై రాయితీని ప్రకటించింది.

# మరోమారు గోదావరికి వరదపోటు

### మొదటి ప్రమాద హెచ్చరిక జారీ

భద్రాచలం,సెప్టెంబర్4(పీపుల్స్ మోటివేషన్): ఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో భద్రాచలంలో గోదావరికి వరద పోటెత్తుతున్నది. గంట గంటకు వరధ ఉధృతి పెరుగుతున్నది. నీటి మట్టం 43.1 అడుగులు చేరడంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ఈ క్రమలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచించారు. వాగులు, చెరువులు వద్దకు ఎవరు సందర్శకులు వెళ్ల కూడదని, మత్స్యకారులు గోదావరి వద్దకు వెళ్లవద్దని అధికారులు హెచ్చరించారు. భారీ వర్షాలు కురుస్తున్నందున గోదావరి నీటిమట్టం పెరిగే అవకాశం ఉన్నది. కాగా, 48 అడుగులకు చేరితే రెండో ప్రమాద హెచ్చరిక, 53 అడుగులకు నీటి మట్టం చేరితే మూడో ప్రమాద హెచ్చరిక జారీ చేస్తారు. ప్రస్తు తం వర్షాలు మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్‌తో పాటు గోదావరి పరీవాహక ప్రాంతంలో వర్షాలు దంచికొడుతున్నాయి. దాంతో వరద పెరిగే అవకాశం కనిపిస్తున్నది.

# ఇక నాణ్యమైన నందిని నెయ్యితో లడ్డూల తయారీ

### మరింత రుచికరంగా తయారు చేసేలా చర్యలు - కర్నాటక మిల్క్ ఫెడరేషన్ నందితో టిటిడి ఒప్పందం
### లడ్డూ తయారీలో మరింత నాణ్యత పాటిస్తామన్న జెఇవో

**తిరుమల,సెప్టెంబర్4(పీపుల్స్ మోటివేషన్):**

శ్రీవారి భక్తులకు మరింత రుచికరమైన లడ్డూ ప్రసాదాలు అందించేందుకు నాణ్యమైన ఆవు నెయ్యి కొనుగోలు చేస్తున్నట్లు టీటీడీ ఈవో జె.శ్యామలరావు చెప్పారు. తిరుపతిలోని టీటీడీ మార్కెటింగ్ గోడౌన్ వద్ద బెంగుళూరుకు చెందిన కర్ణాటక కోపరేటివ్ మిల్క్ ప్రొడ్యూసర్స్ ఫెడరేషన్ లిమిటెడ్ నుండి కొనుగోలు చేసిన నెయ్యి లారీ తిరుపతి నుండి తిరుమలకు బయలుదేరింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమంలో ఈవో శ్రీ జె.శ్యామలరావు అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈవో మీడియాతో మాట్లాడుతూ, లడ్డూ నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టామని, నాణ్యమైన నెయ్యి ద్వారా లడ్డూ నాణ్యత పెరుగుతుందని నిపుణులు తెలిపారన్నారు. గతంలో నెయ్యి సరఫరాదారులు నాణ్యత, రుచి, వాసన లేని ఆవు నెయ్యి సరఫరా చేశారన్నారు. టీటీడీలో నెయ్యి నాణ్యత పరిశీలించేందుకు సరైన ల్యాబరెటరీ లేదని, ప్రయివేటు ల్యాబరెటరీ సౌకర్యం ఉన్నా పరిశీలించలేదన్నారు. టీటీడీలో నూతనంగా అత్యాధునిక ల్యాబరెటరీ ఏర్పాటు చేస్తునట్లు తెలిపారు. ఇందులోని సిబందికి మైసూర్ లో శిక్షణ ఇస్తున్నామన్నారు. నాణ్యమైన నెయ్యి కొనుగోలుకు సంబంధించి నలుగురు ప్రముఖ డైరీ నిపుణులతో కమిటీ ఏర్పాటు చేశామన్నారు. ఇందులో ఎన్‌డిఆర్ఏ విశ్రాంత ఆచార్యులు డా.సురేంద్రనాథ్, హైదరాబాద్ కు చెందిన డా.విజయ భాస్కర్ రెడ్డి, ప్రొ.స్వర్ణ లత, బెంగుళూరుకు చెందిన డా.మహదేవన్ ఉన్నారన్నారు. ఈ కమిటీ నాణ్యమైన నెయ్యి కోసం టెండర్‌లో ఎలాంటి అంశాలు చేర్చాలని దిశ నిర్దేశర చేసిందన్నారు. కమిటీ సూచనలతో గతంలో నెయ్యి సరఫరా చేస్తున్న ఐదుగురు సరఫరాదారులలో ఒకరు అందించిన నెయ్యి నాణ్యత ప్రమాణాలు సరిపోలడం లేదని, కల్తీ నెయ్యిని సరఫరా చేస్తున్నట్లు పరీక్షల్లో నిర్ధారణ అయినట్లు చెప్పారు. ఈ కారణంగా నెయ్యి నాణ్యత మరియు రుచిని మెరుగుపరచడానికి టెండర్ షరతులను సవరించినట్లు తెలిపారు. కొత్త టెండర్ షరతు ప్రకారం, డెయిరీలు నెయ్యిలో ఉడకబెట్టడానికి ముందు కొన్ని గంటలపాటు ఎంపిక చేసిన స్టార్టర్ కల్చర్‌తో వెన్నని పక్వానికి తీసుకురావాలన్నారు. ఇంకా డెయిరీలు కావాల్సిన రుచిని పొందడానికి వెన్నను 120 డిగ్రీలు సెంటిగ్రేడ్ లో 2 -5 నిమిషాలు వేడి చేయాలని చెప్పారు. కర్నాటక కోపరేటివ్ మిల్క్ ప్రొడెక్ట్ నందిని నెయ్యిని ఆమోదించి, నేరుగా కంపెనీ నుండి నెయ్యిని కొనుగోలు చేస్తున్నట్లు ఈవో వివరించారు.అదేవిధంగా, విజయవాడ, హైదరాబాద్ తదితర ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా తిరుమల శ్రీవారి దర్శనానికి విచ్చేసే భక్తుల సంఖ్య గణనీయంగా తగ్గిందన్నారు. భక్తుల విజ్ఞప్తి మేరకు టీటీడీ స్థానిక ఆలయాలు, సమాచార కేంద్రాలలో కూడా శ్రీవారి లడ్డూ ప్రసాదాలను విక్రయిస్తున్నట్లు చెప్పారు. ముఖ్యంగా టీటీడీ స్థానికాలయాలైన తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయం, తిరుపతిలోని శ్రీ కోదండరామ స్వామివారి ఆలయం, శ్రీ గోవిందరాజ స్వామివారి ఆలయం, శ్రీనివాసమంగాపురం శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామివారి ఆలయం, అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి ఆలయం, ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామివారి ఆలయం, దేవుని కడప, హైదరాబాద్ లోని హిమాయత్ నగర్, జూబ్లీహిల్స్, అమరావతి, విజయవాడ, రాజమండ్రి, పిఠాపురం, విశాఖపట్నం, రంపచోడవరం, చెన్నైలోని శ్రీవారి ఆలయాలలో, బెంగుళూరు, వేలూరులలోని సమాచార కేంద్రాలలో సెప్టెంబర్ 2వ తేదీ 50 వేలు, సెప్టెంబర్ 3వ తేదీ 13 వేలు సెప్టెంబర్ 4వ తేదీ 9,500 లడ్డూలు విక్రయించినట్లు ఈవో తెలిపారు. కావున భక్తులు టీటీడీ స్థానిక ఆలయాలు, సమాచార కేంద్రాలలో కూడా శ్రీవారి లడ్డూ ప్రసాదాలు పొందవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈఓ శ్రీమతి గౌతమి, సివిఎస్వో శ్రీ శ్రీధర్, డిప్యూటీ ఈవో శ్రీమతి పద్మావతి, నందిని డైరీ లైజనింగ్ ఆఫీసర్ శ్రీ మల్లికార్జున్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పారిస్ పారాలింపిక్స్.. సరికొత్త రికార్డు సృష్టించిన భారత్ జట్టు..!

పారిస్ పారాలింపిక్స్‌లో భారత క్రీడాకారులు తమ అద్భుత ప్రదర్శనతో సరికొత్త చరిత్ర సృష్టించారు. మంగళవారం భారత్ 5 పతకాలు సాధించడంతో పట్టికలో మొత్తం 20 పతకాలను చేర్చుకుంది. ఇది ఏదైనా ఒక పారాలింపిక్ క్రీడలలో దాని కొత్త రికార్డు. మంగళవారం దీప్తి జీవన్ జీ, శరద్ కుమార్, అజిత్ సింగ్, మరియప్పన్ తంగవెల్లు, సుందర్ సింగ్ గుర్జార్ భారత్‌కు పతకాలు సాధించిపెట్టారు. ఇంతకుముందు టోక్యో పారాలింపిక్ గేమ్స్ 2020లో భారత్ సరికొత్త రికార్డు సృష్టించింది. టోక్యోలో భారత జట్టు 19 పతకాలతో పునరాగమనం చేయగా.. పారిస్‌లో మాత్రం భారత జట్టు ఆ సంఖ్యను అధిగమించి 3 బంగారు పతకాలు, 7 రజత పతకాలు, 10 కాంస్య పతకాలతో సరికొత్త రికార్డు సృష్టించింది. మంగళవారం మహిళల 400 మీటర్ల రేసు (టీ20 కేటగిరీ)లో దీప్తి జివాన్‌జీ కాంస్య పతకాన్ని కైవసం చేసుకుంది. దీప్తి 55.07 సెకన్లతో మూడో స్థానంలో నిలిచింది. ఆ తర్వాత పారా అథ్లెటిక్స్‌లోనే భారత్‌కు మరో నాలుగు పతకాలు వచ్చాయి. పురుషుల జావెలిన్ త్రో (ఎఫ్ 46 కేటగిరీ)లో అజిత్ సింగ్ 65.62 మీటర్లు విసిరి రజత పతకాన్ని గెలుచుకోగా, అతని సహచరుడు సుందర్ సింగ్ గుర్జార్ 64.96 మీటర్ల త్రోతో కాంస్య పతకాన్ని గెలుచుకున్నాడు. పురుషుల హైజంప్ (టీ63 కేటగిరీ) ఫైనల్లో టోక్యో పారాలింపిక్ గేమ్స్ కాంస్య పతక విజేత టి.శరద్ కుమార్ 1.88 మీటర్లు జంప్ చేసి రజత పతకాన్ని గెలుచుకోగా, మరియప్పన్ తంగవేలు 1.85 మీటర్లు దూకి కాంస్య పతకాన్ని గెలుచుకున్నాడు. పారిస్ పారాలింపిక్ గేమ్స్‌లో భారత్ పతకాల సంఖ్య మరింత పెరగవచ్చు. ఎందుకంటే టోక్యో గేమ్స్‌తో పోలిస్తే ఈసారి భారత్ మరో 3 విభాగాల్లో అథ్లెట్లను రంగంలోకి దించింది. 84 మంది పారా అథ్లెట్లతో పారిస్ పారాలింపిక్స్‌కు చేరిన భారత్‌కు చివరి రోజైన సెప్టెంబర్ 8వ



తేదీ వరకు ఇంకా ఎన్నో పతకాలు సాధించే అవకాశం ఉంది. ఇప్పటి వరకు సాధించిన 20 పతకాల్లో భారత్‌కు పారా బ్యాడ్మింటన్‌లో 5, షూటింగ్‌లో 4, ఆర్చరీలో ఒక పతకం లభించింది.

## పాక్‌ను రఫ్ఫాడించి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపిక..

పాకిస్థాన్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లో బంగ్లాదేశ్ 2–0తో విజయం




సాధించింది. తొలిసారిగా బంగ్లాదేశ్ పాక్‌పై టెస్టు సిరీస్ గెలవడమే కాకుండా క్లీన్‌స్వీప్ చేసింది. ప్లేయర్ ఆఫ్ ద సిరీస్ అవార్డు అందుకున్న బంగ్లాదేశ్ ఈ విజయానికి మెహదీ హసన్ హీరోగా నిలిచాడు. మెహ్డీ హసన్ బాల్, బ్యాటింగ్ రెండింటిలోనూ అద్భుత ప్రదర్శన చేసి బంగ్లాదేశ్‌కు టెస్ట్ సిరీస్‌లో చారిత్రాత్మక విజయాన్ని అందించాడు. ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా నిలిచిన తర్వాత, మెహదీ హసన్‌కు 5 లక్షల పాకిస్తానీ రూపాయలు అంటే దాదాపు భారత కరెన్సీలో రూ. 1.5 లక్షలు బహుమతిగా అందించారు. అయితే, ఈ అవార్డును బంగ్లాదేశ్ నిరసనల్లో మరణించిన రిక్షా పుల్లర్, విద్యార్థులకు అంకితం చేశాడు. బంగ్లాదేశ్ చారిత్రాత్మక విజయం తర్వాత మెహదీ హసన్ మాట్లాడుతూ, 'మా దేశంలో సంక్షోభం ఉందని మీ అందరికీ తెలుసు. నిరసనల్లో మరణించిన విద్యార్థులకు నా ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డును అంకితం చేస్తున్నాను. ఆ నిరసనల్లో ఒక రిక్షా పుల్లర్ కూడా గాయపడి మరణించాడు. ఆయనకు నా అవార్డు ఇవ్వాలనుకుంటున్నాను. బంగ్లాదేశ్‌కు చెందిన ఈ ఆల్‌రౌండర్ 2 మ్యాచ్‌ల్లో 155 పరుగులు చేశాడు. అతని బ్యాట్ నుంచి రెండు అర్ధ సెంచరీలు వచ్చాయి. బంగ్లాదేశ్ జట్టు కష్టాల్లో ఉన్న సమయంలో మెహ్సీ హసన్ ఈ పరుగులు చేశాడు. అతని బ్యాటింగ్ సగటు 77.50 బౌలింగ్‌లో మెహదీ హసన్ ప్రదర్శన కూడా అద్భుతంగా ఉంది. ఈ ఆటగాడు 2 టెస్టుల్లో 10 వికెట్లు తీశాడు. ఒక్క ఇన్నింగ్స్‌లో ఐదు వికెట్లు తీసిన ఘనత కూడా సాధించాడు. బంగ్లాదేశ్ ట్రబుల్ షూటర్ తానేనని మెహదీ హసన్ చూపించాడు. జట్టుకు అవసరమైనప్పుడు తన సత్తా చాటుతున్నాడు. ఇప్పుడు మెహదీ హసన్‌కి అసలు పరీక్ష భారత పర్యటన ద్వారా రానుంది. బంగ్లాదేశ్ జట్టు కూడా భారత పర్యటనలో రెండు టెస్టుల సిరీస్ ఆడాల్సి ఉంది.

## ఆ ఇద్దరైతేనే బెటర్ : డీకే



నవంబర్ నెలలో టీమ్ ఇండియా ఆస్ట్రేలియాతో టెస్ట్ సిరీస్ ఆడబోతుంది అన్న విషయం తెలిసిందే. అయితే ఆస్ట్రేలియాతో ఎప్పుడు టెస్ట్ సిరీస్ జరిగినా అది టీమ్ ఇండియాకు ప్రతిష్టాత్మకమే. దీంతో ఆ దేశంతో జరగబోయే టెస్ట్ సిరీస్ ను టీమ్ ఇండియా ఈజీగా తీసుకుంటే మాత్రం మూల్యం చెల్లించుకోక తప్పదు అని విశ్లేషకులు కూడా అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఆస్ట్రేలియా తో జరగబోయే టెస్టు సిరీస్ కోసం భారత జట్టు ఎంపిక ఎలా ఉంటుంది అన్నది కూడా హాట్ టాపిక్ గా మారిపోయింది.ఇక జట్టులో ఎవరిని ఎంపిక చేస్తారో అనే విషయంపై కూడా చర్చ జరుగుతుంది అని చెప్పాలి. అయితే గతంలో టీమిండియా ఏదైనా టెస్ట్ సిరీస్ ఆడుతుంది అంటే చాలు జట్టులో తప్పకుండా చోటు సంపాదించుకుంటారు అనే ఆటగాళ్ళు ఇద్దరు ఉండేవారు. వాళ్లే అజింక్య రహానే, చేతేశ్వర్ పూజార. ఈ ఇద్దరినీ భారత క్రికెట్ ప్రేక్షకులు టెస్ట్ స్పెషలిస్ట్ బ్యాట్స్మెన్లు అని పిలుచుకునేవారు. మిగతా ఫార్మాట్లకు దూరంగా ఉండే ఈ ప్లేయర్లు టెస్ట్ ఫార్మట్ లో మాత్రం తప్పక ఛాన్స్ దక్కించుకునేవారు. కానీ ఇద్దరు కూడా ప్రస్తుతం టీమిండియాలో ఛాన్స్ కోల్పోయారు. ఇక మళ్ళీ వస్తారన్న నమ్మకం కూడా ఎవరికీ లేదు. దీంతో ఈ ఇద్దరు టెస్ట్ స్పెషలిస్ట్ బ్యాటర్ల స్థానాన్ని భారతి చేసే ఆటగాళ్లు ఎవరు అనే విషయంపై చర్చ జరుగుతుంది. ఇదే విషయం గురించి టీమ్ ఇండియా మాజీ ప్లేయర్ దినేష్ కార్తీక్ స్పందించారు. ఆస్ట్రేలియా తో నవంబర్ 22వ తేదీ నుంచి జరిగే బోర్డర్ గవాస్కర్ ట్రోఫీకి గిల్, సర్ఫరాజ్ను ఎంపిక చేయాలంటూ సూచించాడు. సీనియర్లు పూజార, రహనే స్థానంలో వీరిద్దరూ ఆడితే బాగుంటుంది అంటూ అభిప్రాయపడ్డాడు.

## సూర్యకుమార్‌కు గాయం?




ప్రస్తుతం భారతదేశంలో స్టార్ బ్యాట్స్మెన్ గా కొనసాగుతూ ఉన్నాడు సూర్య కుమార్ యాదవ్ ఇండియన్ క్రికెట్లో ప్రత్యేకమైన గుర్తింపును సంపాదించుకున్నారు అన్న విషయాన్ని తెలిసిందే. మైదానం నాలువైపులా ఎంతో అలవోకగా షాట్లు ఆడే సూర్యకుమార్ బౌలర్లతో చెడుగుడు ఆడిస్తూ ఉంటాడు. ఐపీఎల్ లో మాత్రమే కాదు అంతర్జాతీయ క్రికెట్లో కూడా అదరగొట్టి ఏకంగా వరల్డ్ క్రికెట్ కి నయా మిస్టర్ 360 డిగ్రీస్ ప్లేయర్ గా కూడా మారిపోయాడు అని చెప్పాలి. ఇలా గత కొంతకాలం నుంచి టీమిండియా విజయాలలో కీలక పాత్ర వహిస్తున్న ఈ స్టార్ ప్లేయర్ కూ ఇటీవల ఒక ప్రమోషన్ కూడా వచ్చింది. ఏకంగా టీమ్ ఇండియాకు టి20 ఛాన్స్ దక్కించుకున్నాడు అన్న విషయం తెలిసిందే. తన కెప్టెన్సీలో టీమిండియా టి20 ఫార్మట్ లో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించేలా చేసేందుకు సిద్ధమవుతున్నాడు. అయితే ఇప్పటికే టి20 ఫార్మాట్లో తన సత్తా ఏంటో నిరూపించుకున్నా సూర్య కుమార్ యాదవ్ టెస్టు ఫార్మాట్లో కూడా అదరగొట్టాలని అనుకుంటున్నాడు. ఈ క్రమంలోనే మరికొన్ని రోజుల్లో బంగ్లాదేశ్ తో జరగబోయే టెస్ట్ సిరీస్ కోసం ఎంపిక చేసిన జట్టులో తాను కూడా దక్కించుకోవాలని ఆశ పడుతున్నాడు. కానీ టీం ఇండియా స్టార్ సూర్య కుమార్ యాదవ్ కి బిగ్ షాక్ తగిలింది. బుచ్చిబాబు టోర్నమెంట్ ఆడుతూ గాయపడ్డాడు ఈ భారత స్టార్ట్ ప్లేయర్. ఈ క్రమంలోనే మరి కొన్ని రోజుల్లో ప్రారంభం కాబోయే దులిప్ ట్రోఫీ ఓపెనింగ్ రౌండ్ కి దూరం కాబోతున్నాడు. అయితే సెప్టెంబర్ 5వ తేదీ నుంచి ప్రారంభమయ్యే ఈ ట్రోఫీలో ప్రదర్శనల ఆధారంగానే బంగ్లాదేశ్ తో జరగబోయే టెస్ట్ సిరీస్ కోసం జట్టును బీసీసీఐ సెలక్టర్లు ఎంపిక చేయాలని అనుకుంటున్నారు.

## పాకిస్తాన్‌కి దిమ్మ తిరిగే షాక్?



పాకిస్తాన్ క్రికెట్ టీం అంటే ఒకప్పుడు వరల్డ్ ఛాంపియన్గా చూసేవారు. కానీ ఇప్పుడు ఆ జట్టు ఆట తీరు చూస్తూ ఉంటే సగటు క్రికెట్ ప్రేక్షకుడు జాలి పడుతున్నాడు అని చెప్పాలి.అంతలా ఆ జట్టు ఆట తీరు దారుణంగా మారిపోయింది. ఒకప్పుడు అగ్రశ్రేణి టీంగా కొనసాగుతూ పెద్ద పెద్ద టీమ్స్ కి గట్టి పోటీ ఇచ్చిన పాకిస్తాన్ ఇక ఇప్పుడు పసికూన జట్ల చేతుల్లో సైతం దారుణంగా ఓడిపోతుంది అని చెప్పాలి. దీంతో ఇక పాకిస్తాన్ జట్టు అటు వరల్డ్ క్రికెట్లో పూర్వవైభవాన్ని కోల్పోతుంది అని ప్రపంచ క్రికెట్ ప్రేక్షకులు కూడా భావిస్తూ ఉన్నారు. అయితే ఈ ఏడాది జరిగిన వరల్డ్ కప్ లో ఏకంగా నెదర్లాండ్స్ చేతిలో ఓడిపోయి దారుణంగా విమర్శలు ఎదుర్కొన్న పాకిస్తాన్కు ఇటీవల మరో ఘోర పరాజయమ్ ఎదురైంది. ఏకంగా బంగ్లాదేశ్ జట్టు చేతుల్లో ఓడిపోయింది. అది కూడా వారి సొంత గడ్డమీద బంగ్లాదేశ్ లాంటి చిన్న టీం చేతిలో 10 వికెట్ల తేడాతో ఓడిపోయి తీవ్ర విమర్శలు ఎదుర్కొంది. అయితే ఈ రెండు జట్ల మధ్య రెండు మ్యాచ్ల టెస్ట్ సిరీస్ జరుగుతూ ఉండగా.. ఇక ఇటీవల రెండో టెస్ట్ మ్యాచ్ లోను బంగ్లాదేశ్ ఘన విజయాన్ని సాధించి చరిత్ర సృష్టించింది. ఇప్పటివరకు చరిత్రలో ఎన్నడూ లేని ఒక దారుణమైన ఓటమిని చవిచూసింది పాకిస్తాన్ జట్టు. ఎందుకంటే బంగ్లాదేశ్ జట్టు మరో దేశంలో ఆడి తొలిసారిగా ఆ జట్టును టెస్టుల్లో వైట్ వాష్ చేసేసింది. ఇక రెండు మ్యాచ్ల టెస్ట్ సిరీస్ కు పాకిస్తాన్ కోల్పోయింది అన్న విషయం తెలిసిందే. బంగ్లాదేశ్ తో జరిగిన రెండో టెస్ట్ మ్యాచ్ లో రెండో ఇన్నింగ్స్ లో 185 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన బంగ్లా జట్టు కేవలం నాలుగు వికెట్లు మాత్రమే కోల్పోయి లక్ష్యాన్ని చేదించింది. దీంతో అప్పటికే తొలి టెస్ట్ మ్యాచ్లో ఘనవిజయాన్ని సాధించిన బంగ్లాదేశ్ రెండో టెస్ట్ మ్యాచ్ లో కూడా పాకిస్తాన్ ను ఓడించి ఇక సిరీస్ ను వైట్ వాష్ చేసేసింది. రెండో టెస్ట్ మ్యాచ్ లో ఇరు జట్ల స్కోరు చూసుకుంటే.. పాకిస్తాన్ 274 ‌ఠ 179.. బంగ్లా 262 ‌ఠ 185పరుగులు చేశాయి.

## ఎంపైర్‌గా మారబోతున్న ధోనీ ?




మహేంద్రసింగ్ ధోని గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ప్రపంచ క్రికెట్ లోనే అత్యుత్తమ కెప్టెన్ గా రికార్డును నమోదు చేసుకున్నాడు. భారత జట్టును మూడు ఫార్మాట్ల నుంచి నంబర్ వన్ గా నిలబెట్టి తన సత్తాను చాటుకున్నాడు.మూడు ఫార్మాట్లలో భారత జట్టుకు మూడుసార్లు ఐసీసీ ట్రోఫీలను అందించిన కెప్టెన్ గా నిలిచాడు. మిస్టర్ కూల్ గా గుర్తింపు పొందిన ధోనిక్రికెట్ చరిత్రలో ఎన్నో అద్భుతమైన రికార్డులను నెలకొల్పాడు. అయితే ధోనిక్రికెట్ లో మంచి గుర్తింపుతో పాటు వేలకోట్ల రూపాయలను కూడా సంపాదించాడు. అంతర్జాతీయక్రికెట్ కు రిటైర్మెంట్ తీసుకొని దాదాపు నాలుగు సంవత్సరాలకు పైనే అవుతున్నప్పటికీ ధోని క్రేజ్ ఇప్పటికీ తగ్గలేదు. అంతర్జాతీయక్రికెట్ కు రిటైర్మెంట్ తీసుకున్నప్పటికీ ఐపీల్ లో ఆడుతూ యంగ్ ప్లేయర్లకు గట్టి పోటీని ఇస్తాడు. ఇదిలా ఉండగా.... ధోని ఐపిఎల్ కు గుడ్ బై చెబితే ఆ తర్వాత ఏం చేస్తాడు.... అతడి ప్లాన్ ఏంటి.... అనేది పెద్ద చర్చగా మిగిలిపోయింది. ఈ విషయంలో ప్రముఖ అంపైర్ అనిల్ చౌదరి చేసిన కొన్ని వాక్యాలు వైరల్ అవుతున్నాయి. ధోని కావాలనుకుంటే ఒక మంచి అంపైర్ అవుతాడని అనిల్ చేసిన కామెంట్స్ ప్రస్తుతం టాక్ ఆఫ్ ది నేషన్ గా మారుతున్నాయి. ధోని రివ్యూలకు ప్రతిసారి సానుకూల నిర్ణయాలు ఉండవు. ధోని అంచనాలు మాత్రం వాస్తవాలకు ఏ మాత్రం తీసుకొని విధంగా ఉంటాయి. ధోని తన చేతులతో టీ సింబల్ చూపించాడు అంటే స్టేడియంలో పెద్ద చర్చ జరుగుతోంది. ధోనికి ఆట విషయంలో అద్భుతమైన అవగాహన ఉంటుంది. చాలా సందర్భాల్లో ఇతరులు అనవసరంగా ఆప్పీల్ చేయకుండా కూడా ధోని అడ్డుకున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ధోని ఏడు గంటల పాటు మైదానంలో ఉండడానికి రెడీ అంటే ఒక మంచి అంపైర్ అవుతాడు. ఈ విషయంలో ధోని ఏమైనా ఆలోచించి నిర్ణయం తీసుకుంటాడేమో చూడాలని అనిల్ కామెంట్స్ చేశాడు. ప్రస్తుతం ఈ కామెంట్స్ వైరల్ అవుతున్నాయి.

## పురుషుల సెలక్షన్ కమిటీ సభ్యుడిగా అంకోలా స్థానంలో అజయ్ రాత్రా

పురుషుల సెలక్షన్ కమిటీ సభ్యుడిగా అజయ్ రాత్రా నియమితులైనట్లు బీసీసీఐ ప్రకటించింది. అజిత్ అగార్కర్ నేతృత్వంలోని కమిటీలో సలీల్ అంకోలా స్థానంలో ఆయన నియమితులయ్యారు. ఈ కమిటీలో శివ సుందర్ దాస్, సుబ్రోతో బెనర్జీ, శ్రీధరన్ శరత్ ఇతర సభ్యులు కూడా ఉన్నారు. అజయ్ రాత్రా భారత్ తరఫున ఆరు టెస్టులు, 12 వన్డేలు ఆడాడు. అతను అస్సాం, పంజాబ్, ఉత్తరప్రదేశ్‌లకు ప్రధాన కోచ్‌గా కూడా ఉన్నాడు. ఇది కాకుండా రాత్రా 2023లో టీమ్ ఇండియా సపోర్టింగ్ స్టాఫ్‌లో భాగమయ్యాడు. ఇద్దరు సెలక్టర్లు ఒకే జోన్‌కు చెందిన వారు కావడంతో బీసీసీఐ ఒక సెలక్టర్ పోస్టుకు దరఖాస్తులను ఆహ్వానించింది. అజిత్ అగార్కర్, అంకోలా వెస్ట్ జోన్ నుండి వచ్చినవారే. దీంతో నార్త్ జోన్ నుంచి ఎవరూ లేరు. నిబంధనల ప్రకారం.. సెలెక్టర్లందరూ వేర్వేరు జోన్‌లకు చెందినవారు ఉండాలి. ఇప్పుడు అజిత్ అగార్కర్ నేతృత్వంలోని కమిటీలో నార్త్ జోన్ నుంచి అజయ్ రాత్రా కనిపించనున్నారు. అజయ్ రాత్రా గురువారం నుంచి తన పదవిని చేపట్టనున్నారు. ఈ సెలక్షన్ కమిటీ బంగ్లాదేశ్‌తో జరిగే రెండు టెస్టుల సిరీస్‌కు భారత జట్టును ఎంపిక చేస్తుంది. సెలెక్టర్‌గా ఎంపికైన తర్వాత అజయ్ రాత్రా మాట్లాడుతూ.. ఇది నాకు చాలా పెద్ద బాధ్యత. ఇది నాకు సవాలు. భారత క్రికెట్‌కు సహకరించేందుకు నేను సంతోషిస్తున్నాను తన ఆనందాన్ని వ్యక్తం చేశాడు. అజయ్ రాత్రా భారత్ తరఫున 6 టెస్టులు, 12 వన్డేలు ఆడాడు. అతను దేశవాళీ క్రికెట్‌లో హర్యానా తరఫున ఆడేవాడు. 99 ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌ల్లో 4029 పరుగులు చేశాడు. రాత్రా వికెట్ వెనుక 240 అవుట్‌లను కూడా చేశాడు.

తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్

People's Motivation

## సినీ తారల విరాళాలు

**అత్యధికంగా రెండుకోట్లు ప్రకటించిన ప్రభాస్**



రెండు తెలుగు రాష్ట్రాల్లో వరదల నేపథ్యంలో తెలుగు సినీ పరిశ్రమ నుంచి విరాళాలు వెల్లువెత్తు తున్నాయి. జూ. ఎన్టీఆర్‌తో ప్రారంభమైన ఈ సాయం కొనసాగుతూనే ఉంది. ఇప్పటికే మంగళవారం రోజున జూ. ఎన్టీఆర్, సూపర్ స్టార్ మహేశ్ బాబు, పవన్ కల్యాణ్, బాలకృష్ణ, విశ్వక్ సేన్, సిద్దు జొన్నలగడ్డ, కథానాయిక అనన్య నాగళ్ల, యాంకర్ స్రవంతి, దర్శకుడు త్రివిక్రమ్, నిర్మాతలు రాధాకృష్ణ, వంశీ, ఆయ్ మూవీ టీం తమవంతు సాయంగా ప్రకటించిన ఇషయం తెలిసిందే. తాజాగా బుధవారం మెగాస్టార్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెరో రూ.50 లక్షల సాయం ప్రకటించగా, అదేబాటలో అల్లు అర్జున్ కూడా తనవంతుగా రెండు రాష్ట్రాలకు రూ.50 లక్షల చొప్పున సాయం ప్రకటించారు. ఇక పాన్ ఇండియా సూపర్ స్టార్ ప్రభాస్ కోటి చొప్పున రెండు కోట్ల విరాళం ప్రకటించి తన సేవాగుణాన్ని మరో సారి చాటుకున్నాడు. అదే విధంగా కమెడియన్ అలీ ఆంధ్రప్రదేశ్‌కు రూ.3 లక్షలు, తెలంగాణకు రూ.3 లక్షల చొప్పున రూ.6లక్షల విరాళం ప్రకటించారు. కోట శ్రీనివాసరావు లక్ష సాయం ప్రకటించారు.

## జనక అయితే గనక విడుదల వాయిదా




దిల్ రాజు ప్రొడక్షన్స్ పతాకంపై రూపొందుతోన్న సినిమా'జనక అయితే గనక' విడుదల వాయిదా పడింది.. శిరీష్ సమర్పణలో హర్షిత్ రెడ్డి, హన్షిత రెడ్డి నిర్మించారు. అంబాజీపేట మ్యారేజ్ బ్యూరో, ప్రసన్నవదనం వంటి వరుస హిట్ చిత్రాల తర్వాత సుహాస్ హీరోగా నటించగా సంకీర్తన కథానాయికగా చేసింది. సందీప్ రెడ్డి బండ్ల దర్శకత్వం వహించారు. విజయ్ బుల్గానిన్ సంగీతం అందించారు. ఇటీవల విడుదల చేసిన సినిమా ట్రైలర్ మంచి ఆదరణను కూడా దక్కించుకుంది. అయితే అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అయింది. ఈక్రమంలో సెప్టెంబర్ 7న థియేటర్లలో రిలీజ్ చేస్తున్నట్లు విడుదల తేదీని కూడా ప్రకటించి ప్రమోషన్ కార్యక్రమాలు సైతం ప్రారంభించారు. ఇదిలావుండగా ఏపీ, తెంగాణ రాష్ట్రాల్లో తుఫాన్ వల్ల వరద భీభత్సం జరగడం, చాలామంది చనిపోవడం, ఇండ్లు మునగడం, తదితర సమస్యలు తలెత్తాయి.

## శరవేగంగా గుడ్ బ్యాడ్ అగ్లీ మూవీ షూటింగ్



కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ కుమార్ తో పాన్ ఇండియా ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్ రూపొందిస్తున్న బి÷-గగెస్ట్ ఎంటర్‌టైనర్ చిత్రం 'గుడ్ బ్యాడ్ అగ్లీ' ఈ తెలుగు-తమిళ ద్విభాషా చిత్రానికి అధిక్ రవిచంద్రన్ రచన, దర్శకత్వం వహిస్తున్నారు. ప్రస్తుతం ఈ మూవీ హైదరాబాద్‌లో శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి వచ్చిన లుక్ పోస్టర్స్ మంచి స్పందనను రాబట్టుకోగా తాజాగా ఇంట్రెస్టింగ్ అప్డేట్ బయటకు వచ్చింది. అయితే.. ఈసినిమాలో ఇప్పటివరకు హీరోయిన్‌ను ఇంకా ఎంపిక చేయలేదు. ఈ నేపథ్యంలో తాజాగా ఈ మూవీ కోసం త్రిష(÷సతిబరజీ)ను ఎంపిక చేశారు. ఈ మేరకు ఒప్పంద పత్రాలపై సంతకాలు కూడా పూర్తి చేశారు. త్వరలోనే అజిత్ - త్రిష కాంబినేషన్‌లో తెరకెక్కించే సన్నివేశాలను షూట్ చేసేలా దర్శకుడు ఆధిక్ రవిచంద్రన్ ప్లాన్ చేస్తున్నారు.

## హేమ కమిటీ రిపోర్ట్ గురించి అడక్కండి:హీరోయిన్ ఆంఢ్రియా జెర్మయ్య

మలయాళ చిత్రపరిశ్రమలో అవకాశాల పేరుతో 'అడ్జెస్ట్‌మెంట్'పై జస్టిస్ హేమ కమిషన్ ఇచ్చిన నివేదికపై తనను ప్రశ్నించవద్దంటూ సింగర్, హీరోయిన్ ఆండ్రియా జెర్మయ్య స్పష్టంచేశారు. తిరువాన్మియూరులో ఓ ప్రైవేట్ కార్యక్రమంలో ఆమె పాల్గొంది. ఈ సందర్భంగా ఆమెను మీడియా జస్టిస్ హేమ కమిషన్‌పై ప్రశ్నలు సంధించింది. దీనికి ఆండ్రియా జెర్మయ్య సమాధానమిస్తూ, చిత్రపరిశ్రమలో మహిళల లైంగిక వేధింపులపై జస్టిస్ హేమ కమిషన్ ఇచ్చిన నివేదికపై నో కామెంట్స్, ఈ అంశంలో ఎలాంటి ప్రశ్నలు అడగొద్దు' అంటూ కోరారు. నిజానికి ప్రతి అంశంలో ఎంతో బోల్డ్‌గా స్పందించే నటి ఆండ్రియా.. జస్టిస్ హేమ కమిషన్‌పై మాట్లాడేందుకు నిరాకరించడం ఇపుడు చర్చనీయాంశంగా మారింది.





## దర్శకుడు హరీశ్ శంకర్ పెద్దమనసు




### మిస్టర్ బచ్చన్ ఫెయిల్యూర్‌తో 2కోట్లు వాపస్

మాస్ మహారాజ రవితేజ, దర్శకుడు హరీశ్ శంకర్ కాంబోలో వచ్చిన తాజా చిత్రం 'మిస్టర్ బచ్చన్' 'నామ్ తో సునా హోగా' అనేది ఈ సినిమా ట్యాగ్‌లైన్. షాక్, మిరపకాయ్ వంటి సూపర్ హిట్ సినిమాల తర్వాత రవితేజ, హరీశ్ శంకర్ కాంబోలో ఈ సినిమా రావడంతో మూవీపై భారీ అంచనాలు ఉన్న విషయం తెలిసిందే. అయితే ఈ అంచనాలను అందుకోలేక పోయింది ఈ చిత్రం. ఇండిపెండెన్స్ కానుకగా ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాగా.. ఫస్ట్ షో నుంచే మిక్స్‌డ్ టాక్ రావడంతో బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్ అందుకోవడమే కాకుండా.. సోషల్ మీడియాలో విపరీతంగా ట్రోల్ అయ్యింది ఈ చిత్రం. అయితే ఈ సినిమాకు వచ్చిన నష్టాల వలన దర్శకుడు హరీశ్ శంకర్ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుంది. ఈ మూవీ వలన నష్టపోయిన నిర్మాతకు హరీశ్ శంకర్ తన రెమ్యూనరేషన్ నుంచి రూ.2 కోట్లు వెనక్కి ఇచ్చినట్లు సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఈ సినిమాకు హరీశ్ శంకర్ దర్శకుడిగా రూ.10 కోట్ల రెమ్యూనరేషన్ తీసుకున్నట్లు సమాచారం. ఇందులో నుంచే నిర్మాతకు రూ.2 కోట్లు తిరిగి ఇచ్చినట్లు టాక్. అయితే హరీశ్ శంకర్ చేసిన పనికి రవితేజ అభిమానులతో పాటు నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ ఈ సినిమాను నిర్మించగా.. భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటించింది.

Printed, Published and Owned by M.RAMESH, H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh State, and Printing at PSR Printers, No.87-569, Beside, Chenchureddy Apartment, Madhava nagar,Kurnool - 518002 District, Andhrapradesh, Published from H.No. H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh, Editor : M.RAMESH, Mob : 8008622746,E-mail : peoplesmotivation22@gmail.com